



# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక






హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 168, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, బుధవారం - 24- జూలై - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## కేంద్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను



అమరావతి: కేంద్ర బడ్జెట్ పై ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు స్పందించారు. ఏపీ మిగతా..2లో

## ఇలాంటి తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తున్నా



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలను ప్రభుత్వం సుమారు 7-10 రోజుల పాటు నిర్వహించే అవకాశాలున్నాయి. మిగతా..2లో

## కేంద్ర బడ్జెట్‌లో కనిపించని తెలంగాణ పేరు..

# మోదీ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్: కేంద్ర బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన ఏమన్నారంటే.. "ఇది వివక్ష కాదు.. కక్ష పూరితంగా వ్యవహరించారు. మా మంత్రులు 18 సార్లు ఢిల్లీకి వెళ్లి, ప్రధాని, హోంమంత్రి ఇతర మంత్రుల్ని కలిసి రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న హక్కులు, పదేళ్లలో గత ప్రభుత్వం వల్ల జరిగిన నష్టాన్ని సవరించి, అవసరమైన నిధులు ఇవ్వాలని కోరాం. నేను స్వయంగా ప్రధానిని మూడుసార్లు కలిశాను. ప్రధానిని పెద్దన్నగా భావిస్తున్నామని ఆదిలాబాద్ సభలో చెప్పాను. మూడోసారి ప్రధాని అయ్యాక, తెలంగాణకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో పొందుపర్చాలని కోరాను" అని అన్నారు. బడ్జెట్ సారాంశం చూస్తే, తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు. తెలంగాణ అనే పదాన్ని పలకడానికి కేంద్రం ఇష్టపడట్లేదు. తెలంగాణ ఆవిర్భావాన్నే ఆయన తప్పుపట్టారు. ఆయన మనసులో మొదటి నుంచి తెలంగాణ పట్ల కక్షతో ఉన్నారు. ఇప్పుడు ఆయన కక్ష పూరితంగా వ్యవహరించారని మా ప్రభుత్వం భావిస్తోంది. విభజన చట్టం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌కి నిధులు ఇచ్చినప్పుడు, తెలంగాణకు ఇవ్వాలి కదా. స్వయంగా ప్రధానిని కలిసి నమో గంగా, సబర్మతి రివర్ ఫ్రంట్ లాగా.. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఫండ్ కోసం నిధులు అడిగాం. ఈ దేశం 5 ట్రిలియన్ ఎకానమీ అవ్వాలంటే.. హైదరాబాద్‌కి మెట్రోని విస్తరించాల్సిన అవసరం ఉంది. తద్వారా విదేశాల నుంచి పెట్టుబడులు రాగలవు. నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుంది. కానీ దేనికీ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. యూపీఏ ప్రభుత్వం ఇదివరకు ఐటిఐఆర్ కారిడార్ ఇస్తే, దాన్ని అమలు చెయ్యలేదు. దాని ప్రస్తావన లేదు." అని రేవంత్ రెడ్డి అన్నారు. "వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని కేంద్రం అనుకుంటున్నట్లుంది. ఇది కుర్చీ బచావో బడ్జెట్ లాగా ఉంది. బీహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాలకు ఏమీ ఇవ్వలేదు. తన కుర్చీని కాపాడుకునేందుకే ఈ బడ్జెట్ అన్నట్లుంది. ఇంతటి వివక్ష, ఇంతటి కక్ష ఎప్పుడూ లేదు. తెలంగాణ రాష్ట్రం, ప్రజలు, 8 ఎంపీ సీట్లు, 35 శాతం ఓట్లను బీజేపీకి ఇచ్చారు. తెలంగాణ ప్రజల నిర్ణయం వల్ల ప్రధాని మోదీ ఆ సీటులో కూర్చున్నారు. కృతజ్ఞత చూపించాల్సిన మోదీ... కక్షపూరితంగా వ్యవహరించారు. తెలంగాణ ఆత్మగౌరవం పట్ల కేంద్రానికి పట్టింపు లేనట్లుగా కేంద్ర వ్యవహరించింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పి, మంత్రివర్గం నుంచి తప్పుకోవాలి." అని అన్నారు. "తెలంగాణకు ఐఐఎం ఎందుకు ఇవ్వరు? పోలవరంకి ఇచ్చేవారు, పాలమూరు ఎత్తిపోతలకు ఎందుకు ఇవ్వరు? అమరావతికి ఇచ్చేటప్పుడు, హైదరాబాద్ మెట్రో, మూసీకి ఎందుకు ఇవ్వరు? వరంగల్‌లో ఎయిర్ పోర్టుకు ఎందుకు ఇవ్వరు? పెద్దన్నగా భావిస్తుంటే, దుర్మార్గంగా భావిస్తున్నారు.




# పెద్దన్న అంటే.. అడ్డంగా ముంచేశారుగా!..

## ఏపీకి 15 వేల కోట్లు, బీహార్‌పైనేమో నిధుల వర్షం!

# లోపం బాబుదా, మోదిదా?




## విరిగిపడిన కొండ చరియలు..

# 55 మంది మృతి




అడిస్ అబాబా: కొండచరియలు విరిగిపడటంతో 55 మంది మృతి చెందిన ఘటన సోమవారం ఇథియోపియా లో చోటుచేసుకుంది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సోమవారం ఉదయం ఇథియోపియాలో

## 'పూర్వోదయ' పథకం

# ఏపీకి కూడా వర్తింపు



- రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం
- ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం ఉంటుంది
- కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు ఉంటాయి

ఢిల్లీ : ఈ సారి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వరాలు కురిసాయి.




## బడ్జెట్‌లో మిత్రపక్షాలను సంతృప్తిపరిచారన్న లోక్‌సభ ప్రతిపక్ష నేత

మిత్రులను ఆనందింపజేసేందుకు సామాన్యులకు ఏమీ ప్రకటించలేదని ఆరోపణ

కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ-పేస్ట్ చేశారని మండిపాటు

ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ (మంగళవారం) లోక్‌సభలో ప్రవేశపెట్టిన

# ఏపీకి ఇది సరికొత్త ఉషోదయం

- కేంద్ర బడ్జెట్ లో ఏపీకి భారీ కేటాయింపులు
- నిర్మలా సీతారామన్ కు ధన్యవాదాలు తెలిపిన ఏపీ మంత్రి నారా లోకేశ్
- కలల రాష్ట్రాన్ని నిర్మించుకునే దిశగా ఇది తొలి అడుగు అని వెల్లడి



## ఏపీకి ఎక్కువ కేటాయింపులతో మాకేమీ బాధ లేదు.. కానీ..




హైదరాబాద్: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయిస్తారని ఆశించాం.. కానీ దక్కింది శూన్యమని పెదవి విరిచారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ నిధులు కేటాయించినందుకు తమకేమీ బాధ లేదన్నారు. మిగిలిన రాష్ట్రాలను చిన్నచూపు చూడటం సరికాదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఎక్స్ (ట్విటర్) వేదికగా ఆయన స్పందించారు.

### తెలంగాణకు మరోసారి దక్కింది గుండు సున్నానే..

"రూ.48.21లక్షల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకే పెద్దపీట వేశారు. తెలంగాణ రాష్ట్రానికి మరోసారి దక్కింది గుండు సున్నానే. ఏపీ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీలపై

# అభివృద్ధి చెందిన దేశానికి పునాది వేసే బడ్జెట్ ఇది



కేంద్ర బడ్జెట్ 2024-25పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు

అన్ని వర్గాల ప్రయోజనం చేకూర్చే బడ్జెట్‌గా అభివర్ణన

మధ్య తరగతి జీవుల సాధికారతకు దోహదపడుతుందని విశ్వాసం

విద్య, నైపుణ్య ప్రమాణాలను పెంచుతుందని ఆశాభావం

నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మోదీ స్పందన

ఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ (మంగళవారం) లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2024-25పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల జల్లు కురిపించారు. ఈ బడ్జెట్ సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చుతుందని, అభివృద్ధి చెందిన మిగతా..2లో

# రుషికొండ ప్యాలెస్ ఎందుకు కట్టారో తెలియడంలేదు

కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు

2లో

నేరస్తుడు సీఎం అయితే ఎలా ఉంటుందో చూశామన్న చంద్రబాబు

ఒక వ్యక్తి ధనదాహం వల్ల ఎక్కడ చూసినా అవినీతి నెలకొందని విమర్శలు

ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో 100 వరకు అన్న క్యాంటీన్లు నడిచేలా చూస్తాం

రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను దుర్మార్గంగా తీసుకువచ్చారు



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేరస్తుడు ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో చూశామని అన్నారు. పోలీసులు కూడా అలాంటి నేరస్తుడికి సహకరించారని ఆరోపించారు. ఆ నేరస్తుడి పాలనలో సీబీఐ వాళ్లు కూడా అరెస్ట్ చేయలేక వెనక్కి వచ్చారని వెల్లడించారు. కోడికత్తి డ్రామా చూశాం, గులకరాయి డ్రామా చూశాం... కోడికత్తి డ్రామా పనిచేసింది కానీ,,, మిగతా..2లో

# కేంద్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను

మొదటి పేజి తరువాయి

ఏపీ అవసరాలను గుర్తించి, అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు, పారిశ్రామిక రంగం, ఏపీలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం హర్షణీయం అని పేర్కొన్నారు. ఏపీ పునర్ నిర్మాణం దిశగా కేంద్రం అందిస్తున్న ఈ సహకారం ఎంతగానో ఉపకరిస్తుందని చంద్రబాబు వివరించారు. ఎంతో భరోసా అందించేలా ఉన్న ఇటువంటి ప్రగతిశీల బడ్జెట్ ను సమర్పించినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని తెలిపారు.

ఏపీకి కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు...

ఈ ఆర్థిక సంవత్సరంలో అమరావతికి రూ. 15 వేల కోట్ల ప్రత్యేక సాయం,,అవసరమైతే వివిధ ఏజెన్సీల ద్వారా మరిన్ని నిధుల కేటాయింపు,పోలవరం ప్రాజెక్టుకు సహాయ సహకారాలు,ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ,పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాటు అందించే విద్యుత్, రైల్వే, నీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు,విభజన చట్టంలో పేర్కొన్నట్టుగా రాయలసీమ, కోస్తాంధ్రలో వెనుకబడిన ప్రాంతాలకు గ్రాంట్ లు,విశాఖ–చెన్నై కారిడార్ లో కొప్పర్తికి ప్రాధాన్యం

# ఇలాంటి తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తునా..

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశాలను ప్రభుత్వం సుమారు 7–10 రోజుల పాటు నిర్వహించే అవకాశాలున్నాయి. సభ ప్రారంభం కాగానే.. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇలాంటి బాధాకరమైన తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తున్నట్లు చెప్పారు. "లాస్య నందిత తండ్రి సాయన్న నాకు అత్యంత సన్నిహితులు, ఆప్తులు. చాలా సంవత్సరాలు మేం కలిసి పనిచేశాం. ఎమ్మెల్యేలుగా ప్రజాక్షేత్రంలో పనిచేశాం. సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆయన మరణించడంతో తండ్రి వారసత్వాన్ని, బాధ్యతలను నెరవేర్చేందుకు ఆయన కుమార్తె లాస్య నందిత ప్రజాజీవితంలోకి వచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కంటోన్మెంట్ ప్రజలు, మహిళల తరఫున చిత్తశుద్ధితో పోరాడతారని భావించాం. కానీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. తలకు తీవ్ర గాయమై చనిపోయారని వైద్యులు చెప్పారు. ఆ కుటుంబానికి ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. కంటోన్మెంట్ ప్రజల హృదయాల్లో సాయన్న, లాస్య నందిత శాశ్వతంగా నిలిచిపోతారు. వారు చేయాలనుకున్న పనులను ఈ ప్రభుత్వం పూర్తిచేస్తుంది. ఆమె మృతిపట్ల సంతాపం ప్రకటిస్తున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని సీఎం రేవంత్ చెప్పారు.

# విరిగిపడిన కొండ చరియలు.. 55 మంది మృతి

అడిస్ అబాబా: కొండచరియలు విరిగిపడటంతో 55 మంది మృతి చెందిన ఘటన సోమవారం ఇథియోపియా లో చోటుచేసుకుంది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సోమవారం ఉదయం ఇథియోపియాలో మృతి చెందిన ఘటన సోమవారం ఇథియోపియా లో చోటుచేసుకుంది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సోమవారం ఉదయం ఇథియోపియాలో కొండ చరియలు విరిగిపడటంతో పలువురు మృతి చెందారు. ఈ సమాచారం అందుకున్న సహాయక బృందాలు, పోలీసులు శిథిలాల్లో చిక్కుకున్నవారిని వెలికితీస్తుండగా మరోసారి కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో అక్కడ గుమిగూడిన ప్రజలు, సహాయక బృందాలు శిథిలాల్లో చిక్కుకున్నారు. కాగా ఇప్పటివరకు 55మంది మృతదేహాలను వెలికితీసినట్లుగా స్థానిక ప్రభుత్వ అధికారులు వెల్లడించారు. మృతుల్లో మహిళలు, పిల్లలు, స్థానిక పోలీసులు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

### ఏపీకి 15 వేల కోట్లు, బీహార్‌పైనేమో నిధుల వర్షం!

# లోపం బాబుదా, మోదిదా?

ఢిల్లీ: దయనీయ పరిస్థితిలో ఉన్న ఏపీని ఆదుకోవటానికి లక్ష కోట్ల ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వాలని చంద్రబాబునాయుడు ఇటీవల ఢిల్లీ పర్యటనలో నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థించారు. ఇవాళ ప్రకటించినది చూస్తే ఈ సంవత్సరానికిగానూ అమరావతి నిర్మాణంకోసం రు. 15,000 కోట్లు. ముందు సంవత్సరాలలో అదనపు నిధులు ఇస్తామని చెప్పారు. ఏపీకి కీలకమైన పోలవరం ప్రాజెక్టుకు నిధులు సమకూరుస్తామని, త్వరగా పూర్తయ్యేలా చూస్తామని సూత్రప్రాయంగా చెప్పారు. ఇంతకు తప్పితే ఇదమిత్థంగా ఏపీకి కేటాయిస్తున్నట్లు నిర్మల ప్రకటించింది ఏమీ లేదు. మరోవైపు బీహార్‌పై మాత్రం నిర్మల నిధుల వర్షం కురిపించారు. ఆ రాష్ట్రంలోని వివిధ రోడ్ ప్రాజెక్టులకు రు. 26,000 కోట్లు కేటాయించారు. వరదల నియంత్రణకోసం రు. 11,500 కోట్లు ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పిర్‌పైంటిలో 2,400 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని రు. 21,400 కోట్లతో నెలకొల్పుతామని ప్రకటించారు. గయలో పారిశ్రామికవాడను నెలకొల్పుతామని చెప్పారు. గయలోని విష్ణుపాద దేవాలయాన్ని, బోధ్ గయలోని మహాబోధి దేవాలయాన్ని కాశీ విశ్వనాథ దేవాలయం తరహాలో ప్రపంచ స్థాయి వారసత్వ సంపద కేంద్రాలుగా మారుస్తామని ప్రకటించారు. నలంద విశ్వవిద్యాలయాన్ని పునరుద్ధరించటంతోపాటు, నలందను పర్యాటక కేంద్రంగా మారుస్తామని నిర్మల చెప్పారు. 16 మంది ఎంపీలతో కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని నిలబెడుతున్న అతిపెద్ద పార్టీ తెలుగుదేశం అయితే, ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రానికంటే 12 సీట్లతో రెండో అతి పెద్ద పార్టీ అయిన జేడీయూ అధికారంలో ఉన్న బీహార్‌కు పెద్ద పీట వేయటం వెనక ప్రభుత్వ పెద్దల ఉద్దేశ్యమేమిటో ప్రస్తుతానికి తెలిసి రావటంలేదు. దీనికి కారణం, చంద్రబాబు తనకున్న బ్యారగైనింగ్ పవర్ ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోవటమా, లేక మోది తదితర ప్రభుత్వ పెద్దలకు ఏపీ పట్ల నిర్లక్ష్య వైఖరా అనేది తేలాల్సి ఉంది. తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు ప్రత్యేకహోదాకోసమో, దేనికోసమో గానీ, ఫలితాల తర్వాత కేంద్ర మంత్రివర్గ కూర్పు సమయంలో ఏపీకి మంత్రుల సంఖ్య గురించిగానీ, కీలక పోర్ట్‌ఫోలియోల గురించిగానీ మోదిపై ఒత్తిడి తీసుకురాలేదు. పైగా, ఫలితాలు వెలువడగానే ప్రధాని పదవితోసహా దేనికైనా టీడీపీకి అవకాశమిస్తామని కాంగ్రెస్ పార్టీ ఓపెన్ ఆఫర్ ఇచ్చినా, బాబు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. మోదికి ఇంత గౌరవం ఇచ్చినాకూడా చంద్రబాబు పట్ల కేంద్ర ప్రభుత్వ స్పందన సముచితంగా లేదు అనేది సుస్పష్టం. ఇదిలాఉంటే, వైసీపీ నేతలు ఈ విషయంపై చంద్రబాబునాయుడును ఎద్దేవా చేస్తున్నారు. బాబు కేంద్రంలో చక్రం తిప్పలేకపోయారు అని, కేంద్రం ఏపీకి పంగనామాలు పెట్టిందని రాజమండ్రి మాజీ ఎంపి మార్గాని భరత్ వ్యాఖ్యానించారు.

# అభివృద్ధి చెందిన దేశానికి పునాది వేసే బడ్జెట్ ఇది

మొదటి పేజి తరువాయి



లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2024–25పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల జల్లు కురిపించారు. ఈ బడ్జెట్ సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చుతుందని, అభివృద్ధి చెందిన దేశానికి పునాది వేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. మధ్య తరగతి జీవుల సాధికారతకు దోహద పడుతుందని, ఉద్యోగాల కల్పనకు అపూర్వమైన ప్రోత్సాహకాన్ని ఇస్తుందని అభిలషించారు. బడ్జెట్ కేటాయింపులతో గ్రామీణ, పేదలు, రైతులు లబ్ధిపొందుతారని అన్నారు. విద్య, నైపుణ్యాల ప్రమాణాలను పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ యువతకు కొత్త మార్గాలను చూపుతుందని అన్నారు. ఇక మధ్యతరగతి జీవులకు కొత్త బలాన్ని ఇస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ బడ్జెట్ మహిళా కేంద్రీకృతమైదని, మహిళల సారధ్యంలో అభివృద్ధికి, శ్రామికశక్తిలో మహిళలను మరింత భాగస్వామ్యం చేయడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని అన్నారు. అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించిన బడ్జెట్ ఇది అని, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులను పెంచిందని అన్నారు.

### ఆర్థిక వృద్ధికి దోహదం..

రానున్న కొన్నేళ్ల వ్యవధిలో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించేలా ఈ బడ్జెట్ ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కొత్త పన్ను విధానంలో నిబంధనలను సడలించడం ద్వారా పన్ను భారం తగ్గింపుపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి రూ. 1,000 కోట్లు కేటాయించామని మోదీ ప్రస్తావించారు. కొత్త ఆవిష్కరణలు, కొత్త స్టార్టప్ రంగాలకు ట్‌లో బడ్జెకేటాయింపులు చేశామని ప్రస్తావించారు. నగరం, పట్టణం, గ్రామం, చివరిగా ఇంటి స్థాయిలో వ్యవస్థాపకులను సృష్టించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని, ప్రతి ఇంటిలో పారిశ్రామికవేత్తలు ఉద్భవించాల్సిన అవసరం ఉందని తాము భావిస్తున్నట్టు మోదీ వివరించారు. భారతదేశాన్ని అంతర్జాతీయ తయారీ కేంద్రంగా మార్చాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని, ఈ లక్ష్యాలకు బడ్జెట్ బాటలు వేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

# పెద్దన్న అంటే.. అడ్డంగా ముంచేశారుగా!..

మొదటి పేజి తరువాయి





క్విడ్ ప్రోకో కింద నిధులు విడుదల చేస్తున్నట్టు ఈ బడ్జెట్ ఉంది. ప్రధానమంత్రి లాలూచీలో తెలంగాణ ప్రజల హక్కులను కాలరాశారు. ప్రజలు సహించరు. మా నిరసన తెలుపుతాం. బడ్జెట్ సమావేశంలో నిరసన తెలుపుతాం. మిగతా ఎంపీలను సమన్వయం చేసుకొని, తెలంగాణ హక్కుల కోసం పోరాడుతాం. అది ఏపీ విభజన చట్టం మాత్రమే కాదు, తెలంగాణ విభజన చట్టం కూడా. తెలంగాణ ప్రజలకు బీజేపీ సమాధానం చెప్పాలి. మేము ఫ్రెండ్లీగా ఉండాలని ప్రయత్నిస్తుంటే, కేంద్రం ఇలా చేసింది. బడ్జెట్‌ని సవరించి, తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలి. మెట్రో విస్తరణకు నిధులు ఇవ్వాలి. ఫార్మా విలేజ్‌లకు నిధులు ఇవ్వాలి. మూసీ రివర్ ఫ్రంట్ కోసం నిధులను సవరించిన బడ్జెట్‌లో ఇవ్వాలి. కక్షలు, వివక్షలు పక్కనపెట్టి, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలి. లేదంటే బీజేపీకి తెలంగాణలో నూకలు చెల్లినట్లే. కిషన్ రెడ్డి గారు ఉపన్యాసాలు ఇవ్వడం కాదు.. తెలంగాణకు నిధులు ఏం తెచ్చారో చెప్పాలి" అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు పూర్తైన వెంటనే, మంత్రి శ్రీధర్ బాబు.. ఈ కక్ష పూరిత వ్యవహారాన్ని ఖండిస్తూ, తెలంగాణలో తీర్మానం చేసి, ప్రధానికి తెలిపే చర్యలన్నీ తీసుకోవాలని సూచిస్తున్నా. ఈ వివక్ష మంచిది కాదు. ఈ వివక్షే తట్టుకోలేక 2023లో రాష్ట్ర ప్రజలు తీర్పుగా ఇచ్చారు. మళ్లీ అలాంటి పరిస్థితిని మాకు కల్పించవద్దు. బీజేపీ 8 మంది ఎంపీలు, 1 ఎంఐఎం ఎంపీ కలిసి.. మొత్తం తెలంగాణలో 17 మంది ఎంపీలూ, పార్లమెంట్‌లో నిరసన తెలపాలి. రాష్ట్ర హక్కుల కోసం కలిసి కట్టుగా పోరాడాలి. కేంద్రం తీరును కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుపడుతోంది. తప్పనిసరిగా నిరసన కార్యక్రమం తెలుపుతాం." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### కేంద్ర బడ్జెట్‌లో కనిపించని తెలంగాణ పేరు..

### మోదీ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల వరద పారగా.. తెలంగాణకు మరోసారి మొండిచెయ్యే లభించింది. దీంతో తెలంగాణలోని బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు కేంద్ర బడ్జెట్‌పై నిరసన వ్యక్తం చేస్తున్నాయి. కేంద్ర బడ్జెట్‌పై రేవంత్ రెడ్డి స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఎందుకు ఎక్కువ వచ్చాయని అడగనని.. కానీ తెలంగాణకు ఎందుకు అన్యాయం చేశారని రేవంత్ ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌పై ఢిల్లీలో ఆయన స్పందిస్తూ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కక్షపూరితంగా వ్యవహరించినట్లు భావిస్తున్నట్లు తెలిపారు. 18 సార్లు ఢిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు, తానే స్వయంగా మూడు సార్లు ప్రధానమంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు గుర్తుచేశారు. వివక్ష లేకుండా నిధులు కేటాయించాలని నరేంద్ర మోదీని కోరితే మొండిచెయ్యే లభించిందని పేర్కొన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదం నిషేధించారని ధ్వజమెత్తారు. తెలంగాణ అని పలకడానికి కూడా కేంద్ర ప్రభుత్వం ఇష్టపడడం లేదని తెలిపారు. ఈ బడ్జెట్ చూస్తే తెలంగాణపై కేంద్రం ఎంత కక్షపూరితంగా వ్యవహరిస్తుందో అర్థమవుతోందని చెప్పారు.

### కిషన్ రెడ్డి రాజీనామా చేయాలి

ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక కేటాయింపులు ఎందుకు ఇచ్చారని తాము అడగమని.. తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. 'మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. మెట్రోకు నిధులు లేవు. ఐటీఐఈఆర్ కారిడార్ ప్రస్తావన లేదు' అని వివరించారు. ఈ బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్ అని అభివర్ణించారు. ఏపీకి, బిహార్‌లకు తాయిలాలు ఇచ్చి కుర్చీని కాపాడుకునే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. బీజేపీ 8 ఎంపీ సీట్లు, 35 శాతం ఓట్లు ఇస్తే ఏం జరిగిందని ప్రశ్నించారు. తెలంగాణకు బడ్జెట్‌లో జరిగిన అన్యాయానికి కిషన్ రెడ్డి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే ఫ్యాక్టరీ, ఐఐఎం ఎక్కడా అని ప్రశ్నించారు.

### అసెంబ్లీలో తీర్మానం

కేంద్ర బడ్జెట్ చూస్తే క్విడ్ ప్రోకో తీరుగా ఉందని తెలిపారు. బడ్జెట్‌లో జరిగిన అన్యాయంపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరుపుతామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రధానమంత్రికి పంపుతామని తెలిపారు. బానిసలుగా కాకుండా తెలంగాణ పౌరులుగా ఆలోచన చేయాలని కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డికి హితవు పలికారు.

# రుషికొండ ప్యాలెస్ ఎందుకు కట్టారో తెలియడంలేదు

మొదటి పేజి తరువాయి



నేరస్తుడు ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో చూశామని అన్నారు. పోలీసులు కూడా అలాంటి నేరస్తుడికి సహకరించారని ఆరోపించారు. ఆ నేరస్తుడి పాలనలో సీబీఐ వాళ్లు కూడా అరెస్ట్ చేయలేక వెనక్కి వచ్చారని వెల్లడించారు. కోడికత్తి డ్రామా చూశాం, గులకరాయి డ్రామా చూశాం... కోడికత్తి డ్రామా పనిచేసింది కానీ, గులకరాయి డ్రామా పనిచేయలేదని చంద్రబాబు వ్యంగ్యం ప్రదర్శించారు. "ఒక వ్యక్తి ధనదాహం వల్ల ఎక్కడ చూసినా అవినీతి నెలకొంది. ధనదాహంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని దోచేశారు. అన్ని రంగాల్లో దోపిడీకి పాల్పడ్డారు. లక్షల కోట్లు దోచుకున్నారు. ఒక్క మైనింగ్ లోనే రూ. 20 వేల కోట్లు దోచుకున్నారు. ఇష్టారాజ్యంగా ఇసుక దోపిడీకి పాల్పడ్డారు. అవినీతి డబ్బును రాష్ట్రమంతా పంచారు. అసమర్థ నిర్ణయాలతో రాష్ట్రం ధ్వంసమైంది. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రాన్ని పూర్తిగా అభివృద్ధికి దూరం చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారు. రుషికొండ ప్యాలెస్ ఎందుకు కట్టారో తెలియడంలేదు. ప్యాలెస్ ను టూరిజం కోసం ఇవ్వాలని కొందరు అంటున్నారు. నాడు ప్రజావేదిక కూల్చారు... ఆ శకలాలను కూడా తొలగించలేదు. పులివెందుల మాదిరి రాష్ట్రాన్ని తయారుచేద్దామనుకున్నారు. పైశాచిక ఘటనలకు పాల్పడతారు... తిరిగి ఆ నేరం మనపైనే వేస్తారు. బాధితులనే నిందితులుగా చేసిన ఘనత వైసీపీది. వివేకా హత్య కేసు ఎన్ని మలుపులు తిరిగిందో చూశాం. సీబీఐ వాళ్లు కూడా అరెస్ట్ చేయలేని పరిస్థితి ఈ రాష్ట్రంలో కనిపించింది. హూ కిల్డ్ బాబాయ్? అనే ప్రశ్నకు త్వరలోనే సమాధానం వస్తుంది. రాష్ట్రంలో హింసకు తావులేదు... తప్పు చేసిన వ్యక్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ఇకపై రాష్ట్రంలో నేరస్తుల ఆటలు సాగవు. వ్యక్తిగత గొడవలను జగన్ రాజకీయం చేద్దామనుకున్నారు. అందుకే అసెంబ్లీకి రాకుండా ఢిల్లీ వెళ్లారు. నాడు సభలో నన్ను అవమానించారు. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వకుండా ఇబ్బందిపెట్టారు. కానీ ప్రజాక్షేత్రంలో మళ్లీ గెలిచి, అసెంబ్లీలో అడుగుపెట్టాం. వైసీపీ పాలనలో గంజాయి, డ్రగ్స్ విపరీతంగా విస్తరించాయి. డ్రగ్స్, గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం. రాష్ట్రంలో నేరాలు చేయాలనుకుంటే ఊరుకునేది లేదు. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. ఎంతో వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రాన్ని పునర్ నిర్మించే బాధ్యత మాది. ఇటుక ఇటుక పేర్చుకుంటూ వస్తున్నాం. ప్రజలు మాపై పెట్టుకున్న ఆశలను తప్పకుండా నెరవేర్చుతాం. రాజధాని అమరావతి నిర్మాణం కచ్చితంగా పూర్తవుతుంది. పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా లక్ష్యం... తెలుగుజాతి ప్రపంచంలో నెంబర్ వన్ గా ఉండాలనేదే నా ఆకాంక్ష. సూపర్–6 అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకంజ వేసేది లేదు. త్వరలోనే రాష్ట్ర బడ్జెట్ ను కూడా ప్రవేశపెడతాం. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో 100 వరకు అన్న క్యాంటీన్లు నడిచేలా చూస్తాం. రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను దుర్మార్గంగా తీసుకువచ్చారు. ఒక దుర్మార్గుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో చెప్పడానికి ఈ చట్టమే ఉదాహరణ" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

# 'పూర్వోదయ' పథకం ఏపీకి కూడా వర్తింపు

ఢిల్లీ : ఈ సారి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వరాలు కురిసాయి. బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్...ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఈశాన్య రాష్ట్రాలకు వర్తిస్తున్న పూర్వోదయ పథకం ఆంధ్రాకు కూడా వర్తిస్తుందని ప్రకటించడం జరిగింది. అంతేకాకుండా.... రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు ప్రత్యేక సాయం అందించబోతున్నట్లు కూడా ప్రకటన చేశారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు ఉంటాయని కూడా చెప్పారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం ఉంటుందని వెల్లడించారు. పోలవరానికి కావాల్సిన నిధులు కేటాయింపులు చేస్తామని హామీ ఇచ్చారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం అన్నారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం ఉంటుందని వెల్లడించడం జరిగింది. విశాఖ–చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామని ప్రకటన చేశారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. హైదరాబాద్–బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు ఉంటాయన్నారు.విశాఖ–చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఉంటాయని కూడా వివరించారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఉంటుందని స్పష్టం చేశారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. ఏపీ విభజన చట్టంలో పేర్కొన్న మేరకు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఉంటాయన్నారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్.

### ఏపీకి ఎక్కువ కేటాయింపులతో మాకేమీ బాధ లేదు.. కానీ..

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ నిధులు కేటాయించినందుకు తమకేమీ బాధ లేదన్నారు. మిగిలిన రాష్ట్రాలను చిన్నచూపు చూడటం సరికాదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఎక్స్ (ట్విటర్) వేదికగా ఆయన స్పందించారు.

తెలంగాణకు మరోసారి దక్కింది గుండు సున్నానే.. : "రూ. 48.21లక్షల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకే పెద్దపీట వేశారు. తెలంగాణ రాష్ట్రానికి మరోసారి దక్కింది గుండు సున్నానే. ఏపీ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీలపై నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి లేఖ రాశారు. ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవడం లేదు. ఐఐఎం సహా పలు కేంద్ర సంస్థలను ఇవ్వాలని కోరినప్పటికీ ఒక్కటీ ఇవ్వలేదు.

స్వీయ రాజకీయ అస్తిత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష : తెలంగాణ నుంచి ముంబయి– నాగపూర్, బెంగళూరు–చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగినా కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు దిల్లీ వెళ్లి కోరినా వాటినీ పట్టించుకోలేదు. తెలంగాణలో 16 స్థానాలను భాజపా, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు తెలుసుకోవాలి. ఆంధ్రప్రదేశ్, బిహార్‌కు దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అనే విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది.

సోదర రాష్ట్రం బాగుండాలని కోరుకుంటున్నాం.. : ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఎక్కువ ఇచ్చినందుకు మాకేమీ బాధ లేదు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపులు, వారు బాగుండాలని కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం పేరు చెప్పి తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు. ఏపీ రాజధాని అమరావతి, పోలవరంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామని చెప్పారు. ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు ఇస్తామని పేర్కొన్నారు. ఏపీకి ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి దుగ్ధలేదు..సంతోషమే. ఆంధ్రప్రదేశ్, బిహార్‌కు మాత్రమే ఇచ్చి మిగిలిన రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీ మంగళవారం కేంద్ర బడ్జెట్‌ను విమర్శ

మొదటి పేజి తరువాయి

లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2024–25పై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పెదవి విరిచారు. కేంద్ర బడ్జెట్‌ను 'కుర్చీని కాపాడుకునే బడ్జెట్'గా అభివర్ణించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను 'కాపీ అండ్ పేస్ట్' చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మంగళవారం కేంద్ర బడ్జెట్‌ను విమర్శిస్తూ, దీనిని కుర్సీ బచావో బడ్జెట్ అని అభివర్ణించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం 2024–25 బడ్జెట్‌ను తన 7వ వరుస ప్రజెంటేషన్‌గా ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఇది మొదటి బడ్జెట్. 2024 ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టో మరియు మునుపటి బడ్జెట్‌ల యొక్క "కాపీ అండ్ పేస్ట్" పని బడ్జెట్ అని కాంగ్రెస్ మాజీ చీఫ్ పేర్కొన్నారు. బడ్జెట్‌లో మిత్రపక్షాలను సంతృప్తిపరిచారని, ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కన పెట్టి మిత్రపక్షాలకు బూటకపు వాగ్దానాలు చేశామని రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. బడ్జెట్ ద్వారా మిత్రులను ఆనందింపజేశారని, ఏఏలకు (అంబానీ, అంబానీ అనే అర్థంతో) ప్రయోజనం చేకూర్చేందుకు సామాన్యులకు ఎలాంటి ఉపశమనం కల్పించలేదని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో, మునుపటి బడ్జెట్లలను 'కాపీ అండ్ పేస్ట్' విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.

నిరుద్యోగం ఉందని అంగీకరించారు: కాంగ్రెస్

మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఎక్స్ వేదికగా బడ్జెట్ 2024–25పై తీవ్ర విమర్శలు గుప్పించింది. ప్రభుత్వం బడ్జెట్ ఆకట్టుకోవడంపై మాత్రమే దృష్టిసారించిందని, చర్యలపై ఫోకస్ చేయలేదని పేర్కొంది. కాపీ–పేస్ట్ ప్రభుత్వం అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. నిరుద్యోగం జాతీయ సంక్షోభం అనే విషయాన్ని ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం నిశ్శబ్దంగా అంగీకరించినట్టు అయిందని వ్యాఖ్యానించింది. రాజకీయపరమైన ఒత్తిళ్లు కూడా ఉన్నాయని ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ స్పందించింది.

# ఏపీకి ఇది సరికొత్త ఉషోదయం



అమరావతి: కేంద్ర బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులు ప్రకటించడం పట్ల రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఇవాళ్టి బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటనల పట్ల హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ఈ కేటాయింపులు ఏపీ అభివృద్ధికి, సామాజిక లక్ష్యాలను అందుకోవడానికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. "ఏపీకి ఇది సరికొత్త ఉషోదయం. కేంద్రం మన పోరాటాన్ని గుర్తించి పారిశ్రామికాభివృద్ధి, మౌలికసదుపాయాలు, నీటిపారుదల, మానవ వనరుల అభివృద్ధి వంటి ముఖ్యమైన రంగాలను కవర్ చేసేలా ప్రత్యేకమైన, సంపూర్ణ ప్యాకేజి ప్రకటించడం ఏపీ ప్రజలకు గర్వకారణం. ఈ సందర్భంగా కేంద్రం అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు ఉదారంగా సాయం ప్రకటించడం ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన విషయం. నవ్యాంధ్రప్రదేశ్ చరిత్రలో ఇవాళ సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. మన కలల రాష్ట్రాన్ని నిర్మించుకునే దిశగా ఇది తొలి అడుగు" అని నారా లోకేశ్ తన ట్వీట్ లో వివరించారు.

# మహాలక్ష్మమ్మ దేవాలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన

### మున్సిపల్ కమిషనర్ టీ మోహన్



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): మహా లక్ష్మమ్మ బోనాల పండుగ పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మహాలక్ష్మమ్మ దేవాలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించినారు కమిషనర్ మాట్లాడుతూ బుధవారం నుండి మహా లక్ష్మమ్మ బోనాలు ప్రారంభమవుతున్నందున దాని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని దేవాలయ పరిసరాల చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని వాటర్ ట్యాంక్ కడిగి నీరు నింపాలని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం నరేష్ అశోక్ పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు

# జూరాల ప్రాజెక్టుకు పోటెత్తిన వరద!!

### 37 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల!!

### పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): కర్ణాటక రాష్ట్రం ఎగువన కురుస్తున్న భారీ వర్షాల వల్ల గత వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జోగులమ్మ గద్వాల జిల్లా పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద పోటెత్తుతుంది, ఈ వర్షాల వల్ల ఎగువన కురుస్తున్న వర్షాలకు కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి డ్యాం గేట్లు ఎత్తివేయడంతో దిగువకు నీరు వచ్చి చేరుతుంది, జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం 317 మీటర్ల నీటిమట్టం 7.65 టీఎంసీల నీటి నిలువ ఉన్నట్లు అధికారులు తెలిపారు, 1,69 లక్షల క్యూసెక్కుల వరద ప్రాజెక్టులో చేరడం వల్ల అధికారులు 1,45 లక్షల క్యూసెక్కుల నీటిని గేట్లు ఎత్తి దిగువకు వదలడంతో కృష్ణా నది పరవాళ్ళు తొక్కుతుంది, ఈ నీటి ప్రవాహం కొల్లాపూర్ సోమశిల కృష్ణానది మీదుగా శ్రీశైలం డ్యాంకు నీటిని తరలిస్తున్నారు, మొత్తం మీద వర్షాలు పుష్కలంగా కురవడం వల్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ



వ్యవసాయ పనుల్లో నిమగ్నమై సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు, దీనికి తోడు ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీలో భాగంగా లక్ష రూపాయల రుణమాఫీని మాఫీ చేయడంతో రైతుల ఆనందం అవధులు లేకుండా పోతుంది, ఎక్కడ చూసినా పంట పొలాలు పచ్చని పైర్లతో కలకలలాడుతూ కనిపిస్తున్నాయి, ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా కింద నిధులను విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు, బ్యాంకులు తక్షణమే రుణమాఫీ కింద డబ్బులు జమ చేసుకొని తిరిగి కొత్త రుణాలను ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున పంట పెట్టుబడి పంట రుణాన్ని మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు, ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు తక్షణమే రుణాలు మంజూరు చేయించాలని పైత్రులు కోరుతున్నారు,

## కంచికచర్ల మండల ఎంపీడీవో గా గతంలో పనిచేసిన శిల్పాపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సర్పంచ్ మన్నే సాత్విక

నందిగామ (గౌతమ్ న్యూస్): 2022వ సంవత్సరంలో నిర్వహించిన "ఆజాదీ కా అమృత్" మహోత్సవా భాగంగా మండలంలో చేపట్టిన పలు కార్యక్రమాలకు చెందిన నిధులను తన సొంతానికి వాడుకున్న మండల పూర్వ ఎంపీడీవో కె శిల్ప. ఎంపీడీవో శిల్పా పై చర్యలు తీసుకోవాలని పేరకలపాడు సర్పంచి మన్నె సాత్విక కోరారు. కలెక్టరేట్ లో నిన్న సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్ జి. సృజనకు ఫిర్యాదు చేసినట్లు సాత్విక పేర్కొన్నారు... ఎంపీడీవో శిల్పా పని చేసిన కాలంలో చేతి పంపుల సామగ్రి కొనుగోలులో అవకతవకలకు పాల్పడ్డారని, మండల పరిషత్ నిధుల వినియోగంలోనూ అనేక అక్రమాలకు పాల్పడ్డారని తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. బదిలీల్లో భాగంగా ఎంపీడీవో శిల్పాను తెనాలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బదిలీ చేశారని. విచారణ నిమిత్తం ఆమెను తిరిగి ఎన్టీఆర్ జిల్లాలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరును కోరినట్లు పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక తెలిపారు...

# ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కీసర బంక్ లో పెట్రోల్ లో నీరు కలిసింది



నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ మండలంలోని ఒక గ్రామానికి చెందిన వాహనదా రుడు తన ద్విచక్ర వాహనంలో ఓ కీసర బంకులో గురువారం పెట్రోల్ పోయించుకుని రెండు కిలోమీటర్ల వెళ్లగా బైక్ ఆగిపోయింది కీసర పెట్రోల్ బంకులో మంగళవారం పెట్రోల్ పోయించుకుని రెండు కిలోమీటర్ల వెళ్లగా బైక్ ఆగిపోయింది. పెట్రోల్లో నీరు కలిసినందునే బైక్ ఆగిందని నందిగామ కు చెందిన సుజుకి మెకానిక్ చెప్పడంతో శుక్రవారం ద్విచక్ర వాహనంలో ఉన్న పెట్రోల్ను బాటిల్లో నింపి బంకు వద్దకు వెళ్లాడు. బంకు సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో నిరసన తెలిపాడు. ఇలాంటి పెట్రోల్ బంక్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆవేదన ఒ వ్యక్తపరిచాడు.

## జగ్గయ్యపేట రైతు బజార్ లో సబ్సిడీ పై కందిపప్పు, బియ్యం విక్రయ కౌంటర్ ప్రారంభం

నందిగామ (గౌతమ్ న్యూస్): జగ్గయ్యపేట రైతు బజార్ లో సబ్సిడీపై బియ్యం, కందిపప్పు విక్రయాలు బహిరంగ మార్కెట్లో ధరల నియంత్రణకు పేదలకు కందిపప్పు, బియ్యం అందించే దుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలలో భాగంగా కౌంటర్ ను ప్రారంభించినట్లు తెలిపారు. కందిపప్పు కేజీ ?.160లకు, బియ్యం ?48 , ?49 రూపాయలు చొప్పున రెండు రకాలు విక్రయిస్తు న్నట్లు, పేదలంతా ఉపయో గించు కోవాలని కోరారు.

## రీ సర్వే అయిన గ్రామాలలో కౌలుదార్లు కు (సిసిఆర్ సీ) కౌలుదారుగా నమోదు పత్రం కాకా ఇబ్బంది పడుతున్న వైనం

### స్పందించని అధికార యంత్రాంగం.

నందిగామ (గౌతమ్ న్యూస్): గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలలో భాగంగా రి సర్వే విధానం ఒకటి ఆ రీ సర్వే అయిన గ్రామాలలో భూమిలేని చిన్న,సన్నకారు రైతులు కౌలుకి తీసుకొని పంటలు పండించి జీవనం చేసు కుంటున్నటువంటి సన్న కారు రైతులు భూ యజమానుల నుండి కౌలుకు తీసుకొని చేసుకున్నటువంటి రైతులకు కౌలు దారుగా కార్డులు కాక ఆన్లైన్ విధానంలో సన్న చిన్న కారు రైతులు అనేక అవస్థలు పడుతున్న వైనం. ప్రభుత్వం వినూత్నంగా రైతులకు మరియు కౌలుదారులకు అందిస్తున్నటువంటి పంటసాయం, పంట భీమా, పంట నమోదు, అవ్వకపోతే పంట అమ్ముకోవడానికి కూడా వీలు కాదేమోనని, భయాందోళనకు గురవుతున్న సన్న, చిన్నకారు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవేళ అయినను టైం అయిపోయింది అంటారేమోనని. ( కట్ ఆఫ్ డేట్ లో గా) కౌలుదారుగా నమోదు అవ్వకపోతే రైతులు వేదన. కావున సంబంధిత ఉన్నత అధికారులైన ,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ , నందిగామ ఆర్డీవో, సంబంధిత మండలాల ఏంరో లు ఈ విషయం పై స్పందిస్తారని. భూమిలేని సన్న ,చిన్నకారు రైతులకు గిట్టుబాటు ధరలు కు తమ పంటలు అమ్ముకోవడానికి సహకరిస్తారని కౌలు రైతులు కోరుకుంటున్నారు.

## విలీనగ్రామాలకు ఎక్కువ నిధులు మంజూరు చెప్పించండి

### ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేసిన విలీన గ్రామాల నాయకులు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామాలకు ఎక్కువ నిధులు కేటాయించాలని ఆయా గ్రామాల నాయకులు శంతన్ రామరాజు, కౌన్సిలర్ భూక్య రవికుమార్, అడ్వొకేట్ షేక్ పాషా, తదితరులు ఎమ్మెల్యే డా. బీ. మురళీ నాయక్ కు విజ్ఞప్తి చేశారు. 2018లో మున్సిపాలిటీలో విలీనమైన శనిగపురం, బేతోల్, ఈదులపూసపల్లి, గాంధీ పురం, ఆనంతారం, జమాండ్లపల్లి గ్రామాలను అభివృద్ధి చెయ్యడంలో గత బీఆరెస్ పాలకులు, ప్రస్తుత మున్సిపాలిటీ బీఆరెస్ పాలకమండలి పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యేకు వివరించారు. రోడ్లు, డ్రైనేజీ, కరంటు, అందరికీ మంచినీరు లాంటి మౌలికవసతుల కల్పనలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామాల్లోని తండాలు, కాలనీల్లో ఎన్నో సమస్యలు తిష్ట వేశాయన్నారు. పేరుకు మున్సిపాలిటీ అయినా గత ఐదేండ్లలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరిన్ని నిధులు కేటాయించి ఆయా గ్రామాలను అభివృద్ధి పరిచే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ బి.మురళీ నాయక్. అసెంబ్లీ సమావేశాల అనంతరం విలీన గ్రామాల్లో ఉన్న సమస్యలపై దృష్టిపెట్టి ఓ ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ నేతాజీ, గుగులోత్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మానస కు టియుడబ్ల్యూజే(ఐజేయు), జిల్లా పోలీసు యంత్రాంగం ఎప్పుడు అండగా ఉంటుంది

### మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): తల్లిదండ్రులను కోల్పోయిన కురవి మండల కేంద్రానికి చెందిన మానసకు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో దాతల నుండి సేకరించిన రూ.1.37 లక్షల (ఒకలక్ష ముప్పైఏడువేల రూపాయల) ఫిక్స్ డిపాజిట్ చెక్కును అందజేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్, టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, టియుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర నాయకులు అడ్డగోడ రాజేష్, శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గందశిరి రవి, జిల్లాప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లానాయకులు ఆవుల యుగేందర్, ముఖేష్, మధు, విజయ్, పద్మం మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ నిధులు పక్కదారి మళ్లించకుండా ఒక నిర్థిష్టమైన కఠిమైన చట్టం తీసుకురావాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం

### ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




నందిగామ (గౌతమ్ న్యూస్): అసెంబ్లీలో ముందుగా ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల అంశంపై ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలయ్యాయి సమాజంలో వెనుకబడి ఉన్నారని అభివృద్ధి చేయడానికి అవసరం అని అదనపు నిధులు కేటాయిస్తూ.. వారి కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకు వచ్చారు. 2014-19 ఎస్సీ, ఎస్టీలకు కలికాలం.. అంధకారం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను పారదర్శకంగా అమలు చేస్తామని జగన్ హామీతో సరిపెట్టారు ఎంత పారదర్శకంగా అమలు చేశారంటే.. అసలు రూపాయి కూడా కేటాయించలేదు వారికి చెందాల్సిన నిధులను దారి మళ్లించారు. వ్యక్తిగత అవసరాల కోసం పథకాల పేరుతో పంచి.. అవే సబ్ ప్లాన్ నిధులుగా మార్చారు ఈ నిధులు దారి మళ్లించడం చట్ట విరుద్ధం కానీ వైసీపీ అదే చేసింది.. ఎస్సీ, ఎస్టీలను ఘోరంగా మోసం చేసింది ఎస్సీ, ఎస్టీల్ని వైసీపీ వంచించినంత ఘోరంగా మరే ప్రభుత్వం ఎప్పుడూ వంచించలేదు కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం సంతోషకరం గతంలో ఎదైతే ఎస్సీ, ఎస్టీల సంక్షేమ జరిగిందో అదేవిధంగా మళ్లీ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో పెద్ద ఎత్తున సంక్షేమం జరగబోతుంది

# వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన

### వడ్డెబోయిన శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి ఆదేశానుసారం వడ్డెబోయిన శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్, అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని, సుందరయ్య నగర్ తండాలో ని వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి, మాట్లాడుతూ ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చు, మలేరియా, చికెన్ గునియా, డెంగు, ఫైలేరియా వ్యాధులు వ్యాపించును, కాబట్టి ఫ్రైడే డ్రై-డే పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, మస్కిటో లార్వాలను, లేకుండా చూడాలని, పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో, 15వ వార్డ్ కౌన్సిలర్ బి.సరస్వతీ సారయ్య, హౌస్ టు హౌస్ విజిట్ చేసి, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడీ సూపర్వైజర్స్, హెచ్.వీరత్నకుమారి, విజయ్ కుమారి, సుమలత ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# రామన్నగూడెం సీసనల్ హెల్త్ క్యాంప్



ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: వర్షాకాలం సీసనల్ వ్యాధులను ముందస్తుగా గుర్తించడానికి రామన్నగూడెం గ్రామంలో డాక్టర్ ఏ ఎన్ ఎమ్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో డాక్టర్ సూచరిత చే హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వానాకాలం లో డెంగ్యూ,చికెన్ గున్యా, మలేరియా,టైఫాయిడ్ లాంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున జ్వర లక్షణాలు ఉన్న వారి రక్త నమూనాలను సేకరించి పరీక్ష కేంద్రానికి తరలించారు. అనంతరం భాదితులకు మందులు అందించి దోమల నివారణ,వాటి వలన వచ్చే వ్యాధుల గురించి వివరించారు. అనంతరం డాక్టర్ సూచరిత మాట్లాడుతూ దోమల నివారణకు ఇంట్లో కాలిగా ఉండే డ్రంబుల్లో,టైర్లలో, నీటిని నిల్వ ఉంచడం వలన దోమలు పెరిగే అవకాశం ఉందని, వేడి ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని, వేడి చేసిన నీటినే త్రాగాలని, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



# ఐఏఎస్ స్మిత అగర్వాల్ పై ఎస్పీకి ఫిర్యాదు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ పై మంగళవారం వడపట్టి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ తెలిపారు,అనంతరం ప్రభాకర్ శెట్టి నపర్తి జిల్లా కన్వీనర్ గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధం సంఘాల సమన్వయకర్త మాట్లాడుతూ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ ను విధులనుండి వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,వికలాంగులను అవమాన పరిచిన ఐఏఎస్ స్మితా సబర్వాల్ ను వెంటనే డిస్మిస్ చెయ్యాలి, రాష్ట్ర వ్యాప్తంగా మందకృష్ణ మాదిగ నాయకత్వములో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు, వికలాంగులుగా పుట్టడమే పాపమా అని ప్రశ్నించారు, జాలీ చూపాల్సిన ఐఏఎస్ అధికారి ఇలా మాట్లాడడం రాజ్యాంగ విరుద్ధం.అన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ వికలాంగులు కూడా సకలాంగులతో సమానంగా బ్రతకాలని రిజర్వేషన్ ఇస్తే ఆ రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగాలు చేస్తుంటే ఓర్చుకోలేని మీరు ఐఏఎస్ అధికారి గా పదవిలో కొనసాగే నైతిక విలువలను కోల్పోయారని ఆరోపించారు ఒకవేళ వికలాంగులకు రిజర్వేషన్ లు లేకుంటే కనీసం మనిషిగా కూడా చూసేవారు కాదన్నారు, అత్యున్నత పదవిలో ఉండి దివ్యాంగ సమాజ ఆత్మగౌరవాన్నీ దెబ్బతీసేలా ట్వీట్ చేసి, దివ్యాంగుల హక్కులకు బంగం కలిగిస్తూ మాట్లాడిన స్మితా సబర్వాల్ వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం శిక్షించి, వెంటనే సస్పెండ్ చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్)తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, కృష్ణయ్య గంధం లక్ష్మయ్య. శివ నాయక్, తదితరులు పాల్గొన్నారు,

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఘణంగా నిర్వహించాలి

### మావోయిస్టు పార్టీ చర్ల శభరీ ఏరియా కమిటి పేరుతో తో ప్రకటన విడుదల



బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం , అమర వీరుల వారోత్సవాలు ఈ నెల 28 నుండి ఆగష్టు 3 వరకు గ్రామ గ్రామాన పట్టణాల్లో ఘణంగా ని?ర్వహించాలని పిలుపు నిస్తూ మంగళవారం మావోయిస్టు పార్టీ చర్ల శభరి ఏరియా కమిటి కార్యదర్శి అరుణ పేరుతో ఓ ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా గత బీఆర్ ఎస్ ప్రభుత్వం భూస్వాములకు వత్తాసు పలికి ప్రజల ఛీత్కారినికి గురైందని , ఆపరేషన్ కగార్. దా దులను తిప్పికొడుతూ ప్రజా యుద్దాన్ని పురోగమింప చేస్తున్న క్రమంలో దాదాపుగా 200 మంది కామ్రేడ్స్ తమ ప్రాణాలు ప్రజలకోసం అర్పించారని (సి ర్ సి- టు) కంపెనీ కమాండర్( ఆర్ సి ఎం) కామ్రేడ్ శ్రీధర్ శంకర్ వినయ్( డి వి సి ఎం )కామ్రేడ్ వర్గేష్, మంగు, జోగన్న (సివైపి సీఎం) మనిరం (పి పి సి ఎం )రజిత ఏసియన్ బుదురాం( పీఎం) రాజు మాదవి చిత్రు పాలి అమరులైన వారిలో ఉన్నారని తెలిపారు. ప్రజలకు నీళ్లు నిధులు నియామకాలు ఎన్కౌంటర్లు లేని రాజ్యాంగా చేస్థామని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామిక హక్కులు కూడా కరువయ్యాయని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆరు నెలల పాలనలో ఏడు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి అవినీతి రాజ్యమేలుతుందని విమర్శించారు మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రజాస్వామిక లౌకిక శక్తులపై దాడులు చేస్తూ అక్రమ కేసులు పెట్టి నిర్బంధాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు దోపిడి కార్పొరేట్ హిందూ దేశంగా మార్చాలని కలను నెరవేర్చడం కోసమే బిజెపి ప్రభుత్వం తన శత్రువులుగా భావిస్తూ,అంతమందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆదివాసులను మహిళలకు కమ్యూనిస్టులను దళితులను సిక్కులను బౌద్ధులను పార్శీలను ప్రజాస్వామిక వాదులను శత్రువులుగా భావిస్తూ ఉన్నారని తెలిపారు కగారును ఓడించడం మే అమరవీరులకు నిజమైన నివాళి అని తెలిపారు

## ప్రజా సమస్యలను సజావుగా తీరుస్తున్న కోయగూడా గ్రామ పంచాయతీ



ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: కోయగూడా ఎల్లపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పంచాయతీ ఆధీనంలో ఉన్న ప్రతి గ్రామ సమస్య ను సకాలంలో తీరుస్తున్న కోయగూడా ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది. రోడ్ల మీద ఉన్న వర్షపు నీరు, మురికి కాలువలు, దోమల నివారణ పిచికారీ మందు,హెల్త్ క్యాంపు, మిషన్ భగీరథ పైపు లైన్లు లీకేజ్ ఉన్న చోట మరమ్మత్తులు,వీధి లైట్ల వెలుగులు, నిర్వహిస్తూ నెలకొన్న ప్రతి పనిని పూర్తి చేసి గ్రామ ప్రజల సమస్యలు తీరుస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని మెచ్చుకుంటున్నారు.

# రైతు భీమా కోసం దరఖాస్తు

ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా రైతులకు తెలియజేయునది ఏమనగా రైతు బీమా దరఖాస్తు కొరకు మీ మండలం లోని వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో దరఖాస్తు చేసు కోగలరని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కావల్సిన పత్రాలు : దరఖాస్తు ప్రొరం.బీమా పొందవల్సిన రైతు పట్టాపాసు బుక్.రైతు ఆధార్ కార్డ్.నామిని ఆధార్ కార్డు

అర్హతలు : 18-59 సంవత్సరాల వయస్సు కలిగి వుండాలి. జూన్, 28, 2024లోపు పెట్టా పాస్ బుక్ జారి చేయబడిన రైతులు అర్హులు. 14 ఆగస్టు 2006 నుండి 14 ఆగస్టు 1965 మద్య జన్మించిన రైతులు అర్హులు. కొత్త పట్టా పాస్ బుక్ పొందిన రైతులు ఆగష్టు 5 లోపు దరఖాస్తు చేసుకోగలరు. ఇంతకు ముందు నమోదు చేసుకున్న రైతులు మార్పులు ఏమైన వుంటే సంబందిత వ్యవసాయ విస్తరణ అదికారికి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసు కోగలరని జిల్లా కలెక్టరు ఆ ప్రకటనలో కోరారు.

# కామన్ సర్వీస్ సెంటర్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ



టేకులపల్లి(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కామన్ సర్వీస్ సెంటర్లు ప్రతి గ్రామంలో గాని పట్టణంలో గాని ఇంతకీ ముందు నుంచే నడుస్తున్నాయి. సరైన ఆదరణ లేక సెంటర్లు నడవక చాలా మంది ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారు. వి ఎల్ ఈ మిత్రుల కుటుంబాల పోషణ భారమైన పరిస్థితి ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టి సారించి రాష్ట్రానికి సంబందించిన ఆన్లైన్ సేవలు వి ఎల్ ఈ లకు కేటాయించి మా వి ఎల్ ఈ ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా ఉంటారని తెలియ పరుస్తూ వారి కుటుంబాలకి న్యాయం చేస్తాను. కామన్ సర్వీస్ సెంటర్ వి ఎల్ ఈ ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను. సిఎస్సి లో రాష్ట్ర సర్వీసులు అనుసంధానం చేసే విధంగా రాష్ట్ర కమిటీ భాగస్వామ్యంలో ముందుకు వెళ్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కామన్ సర్వీస్ సెంటర్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ తెలిపారు.

## సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి

### డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ కె. సాహితి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని 26వ వార్డు నందు మహిళలపై సమాజంలో జరుగుతున్న గృహహింస మరియు బాల్య వివాహాలు వార్డులో అవగాహన కల్పించడానికి మహిళా చట్టాల గురించి తెలపడానికి డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ కె. సాహితి క్షుణ్ణంగా వివరించారు వార్డులో ఏ మహిళకైనా అన్యాయం జరిగినట్టు మాకు తెలియపరిచిన మేము తగిన చర్య తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ అంబుల వేణుగోపాల్, అంగన్వాడీ టీచర్స్ పద్మావతి, శేషు కుమారి ,లావణ్య, ఆర్పీలు లలిత ,ఝాన్సీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ తిరుపతి నీ మర్యాదపూర్వకంగా కలిసిన బయ్యారం ప్రెస్ క్లబ్ సభ్యులు





బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బదిలీపై వచ్చిన ఎస్సై కె. తిరుపతిని మంగళవారం ప్రెస్ క్లబ్ బయ్యారం (రిజిస్ట్రేషన్ 348/2021) వారు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి మాట మంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జర్నలిస్టులు, పోలీసులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని అన్నారు.ఎప్పుడు అందుబాటులో ఉంటూ మండల ప్రజలకు మంచి సర్వీసు ఇచ్చేందుకు ప్రెస్ క్లబ్ వారు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి వ్యవస్థాపకులు నాయిని ఇంద్రారెడ్డి ,ఇతర కార్యవర్గ సభ్యులు వెంకట్రావు, చంద్రమౌళి జిలాని, ప్రకాష్ రెడ్డి, కపిల్, వినయ్, మునేందర్ ,స్వామి, సంపత్, వెంకటేశ్వర్లు ,మంగు ,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపి బ్లాక్, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, చిన్నపిల్లల ఓపీ, ఆరోగ్య మిత్ర, మందులు ఇచ్చే గది, పోస్ట్ నెటల్ వార్డు, రిసెప్షన్లను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న రికార్డులను పరిశీలించిన కలె క్టర్ ప్రతి రోగి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సకాలం లో విధులకు హాజరు కావాలని అధికారులకు సూచించారు. మాతా, శిశు ఆసుపత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు అవుతున్నాయో అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రు లలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మరిన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో కావలసిన సదుపాయాలు మరియు చేపట్టాల్సిన పనుల కు సంబంధించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, డాక్టర్ సరళ, డాక్టర్ వీరబాబు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డు పై గుంతలను బాగు చెసి వాహన దారులకు ఇబ్బందులు లేకుండా చేసిన బయ్యారం పోలీసులు



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చాలా చోట్ల రోడ్డు గుంతలమయం అయ్యాయి.ఈ రోడ్లను బాగుచేయ్యాలనే సంకల్పంతో మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకెన్ ఆదేశానుసారం ఇల్లందు - మహబూబాబాద్ హైవే రోడ్డు పై కొత్త పేట ఫ్యాక్టరీ దగ్గర రోడ్డు బాగా శిధిలమై వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు గురౌతున్నారు.దిన్ని గమనించిన బయ్యారం పోలీసులు అ శిధిలమైన రోడ్డును ,గుంతలను మట్టితో సదును చేపించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేశారు.పోలీసులు చేసిన ఈ మంచి పనికి సీఐ,ఎస్ఐ,పోలీస్ సిబ్బంది పై ప్రశంసలు వెల్లువేత్తుతున్నాయి.

## తెలంగాణ ప్రజలని నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

### ఉపాధి కల్పన, ఎరువులు, ఆహార సబ్సిడీలకు కోతపెట్టడం దారుణం.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశపర్చిందని, ఇది కక్షసాధింపు చర్యేనని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కేంద్ర బడ్జెట్టుపై అయన స్పందిస్తూ విభజన హామీల్లో భాగమైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటును ఎప్పటినుంచో తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, వాటికి నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపారన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మక్కువచూపిన కేంద్రం తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి ఇరిగేషన్ ఎలాంటి నిధులివ్వకుండా అన్యయం చేశారని అన్నారు. విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని విద్యారంగ నిపుణుల, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేవలం 3.25శాతం నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కీలకమైన రంగాలైన ఉపాధి కల్పన, ఎన్ఆర్ఇజిఎస్, ఆహార సబ్సిడీ, ఎరువుల సబ్సిడీపై భారీ కోతలు విధించారని, గత ఏడాదికంటే ఎన్ఆర్ఇజిఎస్ పథకానికి రూ.4,806కోట్లు, ఆహార సబ్సిడీకి రూ.66,750 కోట్లు, ఎరువుల సబ్సిడీకి రూ.87,000కోట్లు, ఉపాధి కల్పనకు రూ.433కోట్లు కోతపెట్టి రైతులను, పేదలను, కూలీలను, నిరోద్యోగ యువతను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అధికారాన్ని పదిలం చేసుకునేందుకు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు భారీ కేటాయింపులు చేసి, విపక్ష పాలిత రాష్ట్రాలకు మొండిచేయి చూపిందని ఆరోపించారు. కేంద్రబడ్జెట్టులో అన్యాయం జరుగుతున్నా రాష్ట్రానికి చెందిన బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ నోరుమెదపకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.

## సింగరేణి సంపదను రిటైర్డ్ కార్మికులకు వర్తింపచేయండి

### సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగూడెం అధ్యక్షులు మాతంగి లింగయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కి మాతంగి లింగయ్య విన్నపం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంపద అప్పుడు తెలంగాణ ప్రభుత్వం మంచి పనులకు ఖర్చు పెట్టినారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలో వచ్చిన తర్వాత మంచి కార్యక్రమం కోసం సింగరేణి సంపదను ఖర్చు చేయుచున్నారు మంచి పనుల కోసం ఎన్ని చేసినా మీకు ధన్యవాదాలు ,సింగరేణి సంపదను ఏ కార్మికులకు సంఘాలకు సంబంధం లేకుండా ప్రభుత్వ రంగానికి ఖర్చుపెట్టినట్లు మాకు కూడా అంటే రిటైర్డ్ కార్మికులకు కూడా కొంత ఖర్చు పెట్టగలరని మీకు ప్రత్యేకంగా మనవి చేసుకొనుచున్నాము. రిటైర్డ్ కార్మికులకు ఏరియా హాస్పిటల్ నందు ఇన్ పేషెంట్గా వైద్య సౌకర్యం చేస్తే దానికి పంపినవారు రిటైర్డ్ కార్మికుల హెల్త్ కార్డు నుండి డబ్బులు కట్ చేయుచున్నారు అది కట్ చేయకుండా ఆఫ్ చేయించగలరని నా యొక్క మనవి. మరియు హెల్త్ కార్డు భార్యాభర్తలకు 8 లక్షలు మాత్రమే ఇవ్వుటకు ఒప్పందమైనది కానీ నేడు ఆరోగ్య నిమిత్తము వైద్య సౌకర్యాలు ఖర్చులు ఎక్కువ కావడం వల్ల అవి సరిపోకపోవడం వలన వాటిని మార్చి ఇంకా ఎక్కువ పెంచుటకు అనుమతించగలరని మనవి. మరియు కంపెనీ ఆఫీసర్లకు1-1-2017 ఒకటి నుండి గ్రాడ్యుటి 20 లక్షలకు గుర్తించి ఇవ్వడం జరుగుచున్నది అట్లాగే రిటైర్డ్ కార్మికులకు కూడా వారి వేజ్ బోర్డు నుండి గాని లేదా 01-01-2017 నుండి వారికి కూడా 20 లక్షలు వర్తించేలాగా చేయగమనవి చేసుకుంటున్నాము ప్రభుత్వానికి మంచి పనులకు ఖర్చులు ఇచ్చినట్లుగానే రిటైర్డ్ కార్మికులకు కూడా ఆదుకొని రిటైర్డ్ కార్మికులకు దేవుడిగా గుర్తింపు తెచ్చుకుంటారని మనవి చేసుకుంటున్నానని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగూడెం అధ్యక్షులు మాతంగి లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం జెండా ఎగరాలి

### పట్టణంలోని 13వార్డుల్లో ఎంఐఎంను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలి ఎంఐఎం పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి సమద్ బిన్ అబ్దాద్ పిలుపు



కోరుట్ల(గౌతమ్ న్యూస్): రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం పార్టీ జెండా రెపరెపలాడించాలనీ, అందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఎంఐఎం పార్టీ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో సమద్ బిన్ అబ్దాత్, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ తో కలిసి పర్యటించారు. కోరుట్ల పట్టణంలోని గజమ్స్ బ్యాంకెట్ హాల్ లో ఇంఛార్జి సమద్ బిన్ అబ్దాత్



ముందుగా కమిటీ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులతో సమావేశం అయ్యారు. అందరి అభిప్రాయ సేకరణ అనంతరం సభ్యత్వ నమోదు పుస్తకాలను పంపిణీ చేశారు. సభ్యత్వ నమోదు కోసం తాత్కాలిక అడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు. సభ్యత్వ నమోదును ప్రారంభించిన అనంతరం సమద్ బిన్ అబ్దాత్ మీడియాతో మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల లో ఎంఐఎం పార్టీ జెండా ఎగురవేయాలి అంటే ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలను తెలుసుకొని నిత్యం ప్రజల్లో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 20స్థానాల్లో పోటీ చేసేందుకు తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కసరత్తు చేస్తున్నారని చెప్పారు. పార్టీని జగిత్యాల జిల్లాలో సంస్థగతంగా, నిర్మాణపరంగా బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పదునైన మెట్టుగా శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. వివాదాల కతీతంగా, క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా పార్టీ సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు కీలక అంశాలపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కోరుట్ల కు మొట్ట మొదటిసారిగా విచ్చేసిన సమద్ బిన్ అబ్దాద్ కు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు కోరుట్ల పట్టణ కమిటీ నాయకులు పూలమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు యూనుస్ నదీమ్ మెట్పల్లి అధ్యక్షుడు అఖిలుద్దీన్ ప్రధాన కార్యదర్శి అక్రమ పాష, జగిత్యాల కౌన్సిలర్ రజియోద్దీన్, కోరుట్ల నాయకులు అబ్దుల్ రఫీ, నాయకులు రౌఫ్ రహమాన్, చాన్ భాయి, రహీం, మజ్ హర్, వాజిద్, ముశ్తాఖ్, ముజాహిద్, కలీమ్, హఫీజ్, మొహసీన్, షాబద్దీన్, మున్నా, సురేష్, ఖాలీళ్, రైస్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో సింగరేణి యాజమాన్యం సి హెచ్ పి నిర్మాణం కొరకు సమంత కంపెనీ కి ఇచ్చిన

### 400 కోట్ల టెండర్లతో నిర్మించిన సి హెచ్ పి ప్లాంట్ నందు నాణ్యత పై జరిగిన అవినీతిపై విచారణ జరపాలని. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సీతారామయ్య, రాజ్ కుమార్ డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం ఏరియా : సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ జె వి ఆర్ ఓసిపి మరియు జెవిఆర్ సి హెచ్ పి లో గేట్ మీటింగ్ నిర్వహించారు. జెవిఆర్ సి హెచ్ పి ప్లాంట్ ఇంచార్జ్ డివైజియం సోమశేఖర్ గారితో జెవిఆర్ సి హెచ్ పి ప్లాంట్ సందర్శిచడం జరిగినది. ఈ సందర్భంగా సీతారామయ్య గారు మాట్లాడుతూ సత్తుపల్లి నందు 400కోట్లు బడ్జెట్ తో నూతనంగా కోల్ ట్రాన్స్ పోర్టేషన్ కోసం నిర్మించిన కోల్ బంకర్స్ నందు 2సంవత్సరాలకే బంకర్ పగుళ్లు ఏర్పాడటం పై ఏఐటియుసి నాయకులు నిర్ఘాంతపోయారు. కోల్ స్టోరేజ్ 2వ బంకర్ నాణ్యత పైన తగు విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ బంకర్ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై మరియు అవినీతి చేసిన వారిపై అప్పుడు ఉన్న బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల రక్షణే ధ్యేయంగా అని చెబుతున్న యాజమాన్యం సత్తుపల్లి నందు పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కరువైంది అని పేర్కొన్నారు. ఈ . కార్యక్రమం నందు జెవిఆర్ సి హెచ్ పి పిట్ కార్యదర్శి ప్రసాద్, జెవిఆర్ పిట్ కార్యదర్శి నరసింహారావు, మరియు సత్తుపల్లి బ్రాంచి కార్యదర్శి సముద్రాల సుధాకర్, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య , కార్పోరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి , సత్తుపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధారా భీమయ్య , అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్య ప్రకాష్, కిష్టారం పిట్ కార్యదర్శి కిషోర్ కుమార్, సుషీల్, సతీష్, జక్కం శ్రీనివాస్, బాగం అజయ్, మహేష్, బొగ్గు సుధాకర్, కోటేశ్వర రావు, అషోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి డిక్లరేషన్ పై మెమోరాండం...



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బిసి డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఇచ్చిన హామీలపై ఈరోజు నల్లబెల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ కు భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి గారి ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ పై మెమోరాండం ఇవ్వడం జరిగింది . రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల పై కుల గణనా చేసి బిసి కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23% నుండి 42 శాతానికి పెంచుతామని ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చినాక వంద రోజులలో రెండవ దశ గొర్ల పంపిణీకి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుల అకౌంట్లో వేస్తామని గొల్ల కురుమలను మోసం చేశారని బిసి సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సేషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న నిధుల విషయమై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని అన్ని బిసి కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పూచికత్తు లేకుండా పది లక్షల రూపాయలు రుణాలు ఇస్తామని బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లో ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగ అర్హతకు లేకుండా చేస్తున్నారని సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మృత్య సంఘాల చేప పిల్లల పంపిణీ చేయకుండా బిల్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికినట్లుగా అర్థమవుతుందని ముదిరాజ్, గంగపుత్ర ,గౌడ్ ,మున్నూరు కాపు, పద్మశాలి ,విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు కానీ తీసుకోలేదని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నందున పై విషయాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ నల్లబెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ తద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం అయింది. దీనిపై ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించక పోతే లక్షమంది బీసీలతో అన్ని కలెక్టరేట్లతో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తడక వినయ్ గౌడ్ ,ఓబీసీ మోర్చా మండల కన్వీనర్ ఊట్కూరు చిరంజీవి ,మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ కోటి ,యువమోర్చా మండల అధ్యక్షులు సుధా గాని ప్రమోద్, యువమోర్చా డివిజన్ నాయకులు కడియాల విజయ్ ,మండ లోకేష్, సీనియర్ నాయకులు బొల్ల నారాయణ ,నవీన్, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న భవన నిర్మాణ కార్మికుల చలో అసెంబ్లీ నీ జయప్రదం చేయండి

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల జములయ్య.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 26న చలో అసెంబ్లీ నీ జయప్రదం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఐటియుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య తెలిపారు. కొత్తగూడెం లోని యూనియన్ కార్యాలయంలో జిల్లా నాయకుడు పొగుల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ నిరంతరం శ్రమిస్తూ అందమైన భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు జీవితంలో వెలుగు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పెండింగ్లో ఉన్న క్లైమ్లను చెల్లించాలని పెండింగ్ లో ఉన్న కార్మికుల రిజిస్ట్రేషన్ ను పూర్తి చేసి కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలని కార్మికులకు తంబు ఇంప్రెషన్ తొలగించి పాత పద్ధతిలో కొనసాగించాలని ఆయన కోరారు ప్రమాదవశత్తు మరణిస్తే ఎక్స్గ్రేషియా 10 లక్షలు ఇవ్వాలని వివాహ కానుక లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రసూతి సహాయం లక్ష రూపాయలు ఇవ్వాలని సెస్సు రెండు శాతం పెంచాలని సంక్షేమ బోర్డును పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ లాతో 26 న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వించనున్నట్లు ఆయన తెలిపారు ఈ ధర్నా లొ కొత్తగూడెం చుంచుపల్లి లక్ష్మీదేవి పల్లి సుజాతన మండలం జూలూరుపాడు పాల్వంచ లోని భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గెద్దాడి నగేషే, పోగుల కోటేశ్వరరావు, భద్రయ్య మండల పట్టణ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## బయ్యారంలో వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పరిశీలన

### రైతులకు సలహాలు,సూచనలు.





బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని గ్రామంలో పశుల వెంకన్న వెదజల్లే పద్ధతిలో నాటిన పొలాన్ని కె.వి.కే మల్యాల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు,బి.క్రాంతి,రాంబాబు,నీలం కిషోర్ మండల వ్యవసాధికారి బానోతు రాంజీ సందర్శించడం,జరిగినది .విత్తనాలు వెదజల్లే 30 రోజులు కావస్తుంది రైతు దగ్గర నుంచి పూర్తి వివరణ తీసుకొని వారికి ముఖ్యంగా సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.ఇందులో ముఖ్యంగా కలుపు నివారణకు సమస్య ఎట్లా అధికమించవచ్చో రైతులకు శాస్త్రవేత్తలు తెలపడం జరిగింది.కలుపు యజమాన్యం, ఎరువుల యజమాన్యాన్ని ఎలా చేపట్టాలో రైతులకు వివరించడం జరిగినది. అలాగే బంజర తండాలో అజ్మీర సక్రు మిర్చినారును పరిశీలించడం జరిగినది. గత మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలకు మిర్చినారు బాగా చనిపోవడం జరుగుతుందని, రైతులు చెప్పుకోవడం జరిగినది. దీనికి బ్లూ కాపర్ లీటర్ నీటిలో శాస్త్ర వేత్తలకు రైతులకు మూడు గ్రాముల చొప్పున ,లేదా రీడో మిల్ లీటర్ నీటిలో రెండు గ్రాముల చొప్పున . లేదా ప్లాంటోమైసిన్ పంపుకు పది గ్రాముల చొప్పున కలిపి తడిచేటట్లు పీచికారి చేయవలెనని సూచించారు. బయ్యారం మండలంలో దాదాపుగా వెదజల్లే పద్ధతి 3 వేల ఎకరాలకు సాగవుతుందని శాస్త్రవేత్తలతో వ్యవసాయ అధికారి చెప్పడం జరిగినది . అజ్మీర సక్రు వేసిన జీలుగ , వరి నారుని,క్షేత్రాలను,సందర్శించడం జరిగినది . రైతులు అజ్మీర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2 వ ఏఎన్ఎం లను రెగ్యులర్ చెయ్యాలి

### పిఆర్సి బకాయలు వెంటనే చెల్లించాలి.

### భీమా సౌకర్యం కల్పించాలి.

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం :తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రెండవ ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్నటు వంటి వారిని భేషరతుగా పర్మనెంట్ చేయాలని ఏఐటీయూసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సమ్మె సందర్భంగా చర్చల్లో భాగంగా ఏఎన్ఎం ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తాం అని లేదా గ్రాస్ శాలరీ ఇవ్వడం, పని ఒత్తిడి తగ్గించాలి అనేదానిపై ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఇంతవరకు ఆ కమిటీ సమావేశమైంది లేదు ప్రస్తుతం ప్రభుత్వం సమస్యలపై నోరు మేద పటం లేదు అని సమ్మె సందర్భంగా ఈ నాటి మంత్రులు ప్రతి పక్ష హెూదాలో వచ్చి ఏఎన్ఎం లను కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక పర్మినెంట్ చేస్తాం అన్న హామీ మర్చిపోయారా అని ప్రశ్నిచ్చారు, తక్షణమే ఇంటర్ నెల గా 2 వ ఏఎన్ఎం లను పదోన్నతి కల్పించి ప్రభుత్వం ఉద్యోగులగా మార్పు చెయ్యాలి అని. పిఎఫ్ ,గ్రాడ్యూటీ, పెన్షన్, కారుణ్య నియామకాలు చేపట్టాలని, ట్రాన్సఫర్ లు జరపాలి అని పదోన్నతి కి అవకాశం ఇవ్వాలి అని కోరినారు.ఈ సమావేశం లో యూనియన్ జిల్లా అధ్యక్షులు బానోత్ పార్వతి, కార్యదర్శి ప్రియాంక,జ్యోతి, పుష్ప, రాములమ్మ, పద్మజ, అరుణ, దేవిక,అరుణ కుమారి,రాదా, రాణి, కౌసల్య. తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూర్ (గౌతమ్ న్యూస్): అంగన్వాడి కేంద్రాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మ బాట- అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మండలంలోని అమర్ సింగ్ తండా, కర్రె భిక్యా తండా, మంగళ్ సాయి తండాలలో నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లకు పంపించాలని తల్లిదండ్రులను మరియు గ్రామస్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రీ స్కూల్ కార్యక్రమాలను వినియోగించుకొని పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించడమే అంగన్వాడి యొక్క లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కీర్తన,రమేష్, అంగన్వాడీ టీచర్లు వి.భారతి, జె.కమల, జి.విజయ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ

## సంక్షేమ పథకాలు అందించాలి

### సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ




మరిపెడ (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో రైతాంగ కార్మిక ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా నిధులను కౌలుదారులకు రైతులకు వృద్యాప వితంతు వికలాంగుల కొత్త పింఛన్లను తక్షణమే మంజూరు చేయాలని మరిపెడ ఎమ్మార్వో గారికి వినపత్రాన్ని అందించడం జరిగింది అలాగే మరిపెడ మండల లోని వివిధ సమస్యలపై కూడా తక్షణమే పరిష్కరించాలని మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని మరిపెడ మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్ పునరుద్ధరించాలని బురదమయంగా ఉన్న కాలనీ రోడ్లను సిసి రోడ్ల గా మార్చాలని అంటువ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది నిరంతరం గ్రామాలలో ప్రభుత్వ వైద్యులు వైద్య సేవలు అందించాలని ఎరువుల కొరత లేకుండా చూడాలని మొదలగు తదితరుల డిమాండ్లతో వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్ యాకన్న అంజి దయాకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయి

### మిత్రపక్షాలకు పెద్దపీట రాష్ట్ర ప్రస్తావనే లేకపోవడం శోచనీయం

### మరిపెడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్



మరిపెడ (గౌతమ్ న్యూస్): బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయి నా తెలంగాణ, డోర్నకల్: కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయే లభించిందని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ అన్నారు. మంగళవారం బడ్జెట్ విడుదల అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. బిహార్, ఆంధ్ర ప్రదేశ్ కు భారీ ఎత్తున నిధులు కేటాయించి పెద్ద పీట వేసి తెలంగాణను మరిచారని విమర్శించారు. బడ్జెట్? లో ఎక్కడా తెలంగాణ ప్రస్తావనే లేకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణకు కేటాయింపులు ఉంటాయని ఎంతో ఆశగా ఎదురు చూస్తే నిరాశ తప్పలేదన్నారు. ములుగులో గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్? ఊసే లేకపోవడం బాధాకరమన్నారు. అరచేతిలో వైకుంఠాన్ని చూపెట్టాలా బడ్జెట్? ఉందని తాజుద్దీన్? విమర్శించారు. తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణకు "గాడిద గుడ్డే"

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ(గౌతమ్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర నిరాశే ఎదురైంది. తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మరోసారి గుండు సున్నా దక్కిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. 16 స్థానాలు ఉన్న ఏపీ, బీహార్ రాష్ట్రాలకు నిధులు కేటాయించారు. తెలంగాణలో మాత్రం ఏం జరుగుతుందో ప్రజలు గమనించాలని కోరారు. ఏపీకి ఎక్కువ నిధులు ఇచ్చినందుకు మాకు బాధ లేదు సోదర రాష్ట్రంగా ఏపీ బాగుండాలని కోరుకుంటున్నాం. కానీ మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడడం చాలా బాధాకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పారు కానీ తెలంగాణ డిమాండ్లను ఏమాత్రం పట్టించుకోలేదు. తెలంగాణకు గాడిద గుడ్డే అన్న చందంగా కేటాయింపులు జరిగాయని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రధాని మోడీకి అదానీ, అంబానీల మీద ఉన్న ప్రేమ తెలంగాణపై లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మూడుసార్లు అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత కు అసెంబ్లీలో నివాళులర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

హనుమకొండ (గౌతమ్ న్యూస్): కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందితసాయన్న అకాల మరణానికి చింతిస్తూ శాసనసభలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ సాయన్న కుటుంబంతో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గౌరవ సభ్యులతో కలిసి స్మరించుకున్నారు. లాస్య నందిత సాయన్న మృతిపై సంతాప తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని తెలిపారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్

### మర్యాదపూర్వకంగా కలిసి జిలకర యాలాద్రి




నెల్లికుదురు (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ చిర్ర రమేష్ బాబును తొర్రూర్ వ్యవసాయం మార్కెట్ తెలంగాణ రాష్ట్ర తొలి వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి మర్యాదపూర్వకంగా కలిసి రానున్న స్థానిక ఎన్నికలలో న్యాయపరంగా పనిచేయాలని అన్నారు స్థానిక ఎస్సై చిర్రరమేష్ బాబు మాట్లాడుతూ న్యాయం ఎవరికీ చుట్టం కాదన్నారు ఇదే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### 38 వేల రూపాయల నగదు, 02 ద్వి చక్ర వాహనాలు, 05 మొబైల్స్ స్వాధీనం

### మహబూబాబాద్ టౌన్ ఎస్.ఐ భూక్యా విజయ్ కుమార్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రం టౌన్ పోలీస్ పరిధిలో పెరక భవన్ సమీపంలో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారు అని విశ్వాసనియా సమాచారం మేరకు మహబూబాబాద్ టౌన్ ఎస్.ఐ విజయ్, సిబ్బందితో కలసి దాడి చేసి 38 వేల రూపాయల నగదు, 02 బైక్ లు, 05 మొబైల్స్ స్వాధీనం చేసుకోడం జరిగింది. జిల్లాలో ఎవరు కూడ ఇలాంటి ఆక్టివిటీస్ కి పాల్పడకుడదని, మరియు ప్రోత్సహించారాదని, ఇలాంటి ఆక్టివిటీస్ చేసే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటన ద్వారా స్పష్టం చేసారు. పేకాటలో పట్టుబడిన వారి వివరాలు టునగర్ ఈశ్వర్ తండ్రి పాపా, మహబూబాబాద్. మాలే లక్ష్మణ్, తండ్రి మాలే రాజేశ్వరారావు, మహబూబాబాద్. గుండ్ల రాజశేఖర్, తండ్రి వీరాస్వామి, మహబూబాబాద్. బండారి శ్రీనివాస్ తండ్రి ముస్తయ్య, ముకుందపురం, ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఎర్ర నాగేశ్వర్రావు, తండ్రి మల్లయ్య, మహబూబాబాద్. ఓరుగంటి ధనుంజయ, తండ్రి నారాయణ,ముస్తఫా నగర్, ఖమ్మం. పరారిలో ఉన్న నిందితుడు. ఎండీ.ఫరీద్, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్, మహబూబాబాద్.

## తెలంగాణ ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గిఫ్ట్ ఇస్తే బడ్జెట్లో మొండి చేయి చూపిన కేంద్ర బిజెపి ప్రభుత్వం

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి రెడ్డి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో 8 మంది బిజెపి పార్లమెంటు సభ్యులుగా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి బండి సంజయ్ ఉండి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలం చెందారని, విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ గిరిజన యూనివర్సిటీకి నిధులు ఏవి, ఎన్నికల ముందు ప్రధానమంత్రి పలు ఎన్నికల సభల్లో బిజెపి మళ్లీ దేశంలో అధికారంలోకి వస్తే తెలంగాణను అన్ని విధాలుగా బడ్జెట్ లో ఆదుకుంటామని, గొప్పలు చెప్పి ఓట్లు దండుకొని నేడు అధికారంలోకి వచ్చి తెలంగాణకు మొండి చేయి చూపెట్టడం బాధాకరమని, అన్ని రంగాల్లో బడ్జెట్ లో తెలంగాణకు బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు మొత్తంగా 8 మంది ఎంపీలు ఉండి ఇక్కడికి వచ్చి మాటలు చెప్పడం తప్పే ఢిల్లీలో మోడీ ముందు మాట్లాడలేకపోతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే మాట్లాడని బిజెపి తెలంగాణ ఎంపీలు తెలంగాణ నుండి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి బండి సంజయ్లు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. వీరికి పదవులు ఎందుకు తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే రాజీనామా చేసి ఢిల్లీలో కొట్లాడాలని, బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తెలంగాణకు నిరాశపరిచిందని అన్నారు.

## హనుమకొండ కలెక్టరేట్ ముందు క్యాబ్ డ్రైవర్ల ధర్నా

హనుమకొండ (గౌతమ్ న్యూస్): క్యాబ్ డ్రైవర్ల సమస్యల పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర క్యాబ్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటార్ వాహన చట్టం 2019 సవరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన డ్రైవర్లకు కార్పొరేషన్ ద్వారా వాహనాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి.కళావతి భాయ్





మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్, మహబూబాబాద్ లోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలోని పిల్లల డార్మెటరీలను, వంట చేసే స్థలం, బోజనశాల, స్టోర్ రూమ్, బాత్రూములు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం తప్పనిసరిగా స్థానిక మున్సిపాలిటీ వారితో, రెండు రోజులకు ఒకసారి శుభ్రం చేయించుకోవాలని, పిల్లలు తిన్న తర్వాత మిగిలిన అన్నం డస్ట్ బిన్ లో వేసి, దానిని కూడా మున్సిపాలిటీ వారు రోజు తీసుకుపోయే విధంగా చూడాలని హెడ్మాస్టర్, వార్డెన్ సూచనలు చేశారు. బాలికలు రుతుక్రమ పరిశు భ్రతను పాటించాలని, భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత తప్పనిసరిగా చేతులను సబ్బుతో శు భ్రపరచుకోవాలని అన్నారు. హెడ్మాస్టర్, వార్డెన్ పాఠశాలలో ఉన్న ఏఎన్ఎం పిల్లలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే వెంటనే యు.పి.హెచ్సికి లేదా ప్రభుత్వ జనరల్ హాస్పటల్ కు తీసుకొని వెళ్లాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి.పి.హెచ్.ఎన్ మంగమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసయ్య, వార్డెన్ అనిత, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, అనుష మరియు ఉపాధ్యాయులు హాజరు అయ్యారు.



## గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం చెక్ అందజేత



నర్సంపేట(గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామం లో గీత కార్మికుని కుటుంబానికి బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహాయం చెక్ మంగళవారం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మర్ద సాంబయ్య గౌడ్ ఇటీవల రోజు వారి వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడి మరణించడం జరిగింది. తాడి కార్పొరేషన్ నుండి దహన ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా 25,000 రూపాయలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్ ను బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ల చేతుల మీదుగా కీ.శే. మర్ద సాంబయ్య గౌడ్ సతీమణి సుశీల కు అందజేశారు. ప్రమాదవషాత్తు చనిపోయిన సాంబయ్య గౌడ్ విషయం పై వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన బీసీ కార్పొరేషన్ చైర్మన్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేషం ఐఏఎస్, తాడి కార్పొరేషన్ ఎం డి. ఉదయ్ ప్రకాష్, ఎక్సయిజ్ శాఖమాత్యులు జూపూడి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, లోన్ సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ లకు సాంబయ్య గౌడ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకన్న గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, నర్సంపేట, చెన్నారావు పేట మండలాల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, గోడిశాల మల్లయ్య గౌడ్, కార్యదర్శి కొండి రాము గౌడ్,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్,గోడిశాల శ్రీనివాస్ గౌడ్,మర్ద సతీష్ గౌడ్, దీకొండ వెంకట్ గౌడ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్



వరంగల్ (గౌతమ్ న్యూస్): గత పది ఏళ్ల నుండి కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతూనే ఉంది ఈరోజు జరిగిన బడ్జెట్లో కూడా తెలంగాణ ఊసే లేదు రాష్ట్ర ప్రజలు 8 మంది ఎంపిలను బిజెపికి ఇస్తే తెలంగాణ కి ఇంత అన్యాయమా ఎనిమిది మంది ఎంపీలు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సమాధానం చెప్పినంకనే రాష్ట్రంలో తిరగాలి మిత్రపక్షమైన బీహార్ ఏపీల మిత్రపక్షాలకు బడ్జెట్ కేటాయించడం కేటాయిస్తామనడం కేవలం ఇది ప్రభుత్వం పడిపోకుండా కాపాడుకునే బడ్జెట్ మాత్రమే దేశంలో నిరుద్యోగం పెరిగిపోయింది ఏపీ విభజన చట్టం ప్రకారం కట్టుబడి ఉన్నాం అని చెప్పడం తెలంగాణ విభజన విషయం మాట్లాడకపోవడం పోలవరం రంగారెడ్డి జాతీయ హెూదా ఊసే లేకపోవడం తెలంగాణలో బిజెపి శకం ఈగ ముగిసినట్టే బిజెపి పతనం ప్రారంభం అయింది అని జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్ అన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం: సీఎం రేవంత్ రెడ్డి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలి



న్యూ ఢిల్లీ(గౌతమ్ న్యూస్): కేంద్ర బడ్జెట్ పై తీవ్రంగా స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. కేంద్రంలోని మోదీ సర్కార్ పై ఆయన నిప్పులు చెరిగారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పట్ల కక్ష పూరితం గా వ్యవహరించారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వికసిత్ భారత్ లో తెలంగా ణ భాగం కాదన్నట్లుగా కేంద్రం తీరు ఉందని ధ్వజ మెత్తారు. బీహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాలకు కేటాయింపులు లేకపోవడం దారుణం అన్నారు. ఓట్లు, సీట్లు మాత్రమే తెలం గాణ నుంచి కావాలి..కానీ, తెలంగాణ ఆత్మగౌరవం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేదని మరోసారి రుజువైందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించాలని కోరుతూ ఢిల్లీకి 14సార్లు వెళ్లి వినతిపత్రాలు ఇచ్చి నా.. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి నిధులు కేటాయిం చలేదని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీని తాము పెద్దన్నగా భావించామని, తెలంగాణకు పెద్దన్నగా న్యాయం చేయాలని, నిధులు కేటాయించాలని ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను కోరినా ప్రయో జనం లేకపోయిందన్నారు. కేంద్ర బడ్జెట్ లో కనీసం తెలంగాణ అనే పదాన్నే ఉచ్చరించలేదని సీఎం రేవంత్ అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఇవాళ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా, నరేంద్ర మోదీ మంత్రివర్గంలో యూ నియన్ కేబినెట్ మినిస్టర్ గా కిషన్ రెడ్డి బాధ్యత వహిం చాలి. తెలంగాణకు జరిగిన అన్యాయానికి తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాప ణలు చెప్పి, తక్షణమే మోదీ మంత్రివర్గం నుంచి కిషన్ రెడ్డి తప్పుకోవాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రష్యా అథ్లెట్లు అనాథల్లా..

ఒలింపిక్స్‌లో ఒకప్పుడు రష్యాది తిరుగులేని ఆధిపత్యం. ఆ దేశం నుంచి వందల మంది అథ్లెట్లు బరిలోకి దిగేవారు. పతకాలూ పెద్ద ఎత్తున కొల్లగొట్టేవాళ్లు. అగ్ర స్థానం కోసం అమెరికాతో సై అంటే సై అంటూ ఢీకొట్టేది ఆ దేశం. అలాంటిది ఇప్పుడు రష్యా నుంచి కేవలం 15 మంది అథ్లెట్లు మాత్రమే పారిస్ ఒలింపిక్స్ బరిలో నిలవడం ఆశ్చర్యం కలిగించే విషయం. ఆ 15 మంది పేర్ల వెనుక కూడా రష్యా ఉండదు. తటస్థ అథ్లెట్లుగానే పోటీ పడబోతున్నారు. తమ దేశ జెండా చేబూనే అవకాశం వారికి లేదు. రష్యా అథ్లెట్లు పతకం గెలిచినా ఆ దేశ జాతీయ గీతం వినిపించదు. డోపింగ్ కుంభకోణం కారణంగా 2020 ఒలింపిక్స్‌లోనూ రష్యా క్రీడాకారులు తమ దేశపు జెండా లేకుండానే పోటీ పడ్డారు. కానీ అప్పుడు పూర్తి స్థాయి జట్లే బరిలోకి దిగాయి. టోక్యోలో 330 మంది రష్యా అథ్లెట్లు పోటీ పడితే.. 20 స్వర్ణాలు సహా 71 పతకాలు సాధించారు. కానీ ఈసారి పరిస్థితి పూర్తి భిన్నం. ఉక్రెయిన్‌పై రెండేళ్లుగా యుద్ధం చేస్తుండడంతో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ రష్యాపై నిషేధం విధించడమే కాక.. ఆ దేశ అథ్లెట్లు పారిస్‌లో పోటీ పడాలంటే కొన్ని షరతులు పెట్టింది. అథ్లెట్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంతో పాటు ఉక్రెయిన్ యుద్ధానికి మద్దతు ప్రకటించి ఉండకూడదు. సైన్యంతో ఒప్పందం కలిగి ఉండకూడదు. వ్యక్తిగత ఈవెంట్లలో పోటీ పడే క్రీడాకారులకు మాత్రమే అవకాశం. జట్లకు ఛాన్స్ లేదు. వీటిని అనుసరించే రష్యా క్రీడాకారులకు ఐఓసీ ఆహ్వానాలు పంపింది. అయితే వందల మంది రష్యా అథ్లెట్లు దేశం వైపు నిలిచి స్వచ్ఛందంగానే ఒలింపిక్స్‌ను బహిష్కరించారు. మెద్వెదెవ్, ఆంద్రీవా సహా ఏడుగురు టెన్నిస్ క్రీడాకారులు, ఇంకో 8 మంది ఇతర క్రీడల అథ్లెట్లు మాత్రం ఈ షరతులకు లోబడి ఒలింపిక్స్ బరిలో నిలిచారు. వీరిపై స్వదేశంలో దేశ ద్రోహులుగా ముద్ర పడింది. రష్యాలో ఏ టీవీ ఛానెల్ కూడా ఒలింపిక్స్‌ను ప్రసారం చేయట్లేదు. దీంతో పారిస్‌లో పోటీ పడే రష్యా అథ్లెట్లు అనాథల్లా మారినట్లయింది.

# దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం తిరోగమన దిశలో సాగుతున్నది.



హైదరాబాద్ : గత మూడు నెలలుగా అన్ని ప్రధాన మెట్రో నగరాల్లో భూముల క్రయవిక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయని, ఏప్రిల్-జూన్ త్రైమాసికం (క్యూ-2)లో మొత్తంగా 325 ఎకరాలకు సంబంధించిన 25 లావాదేవీలు మాత్రమే జరిగాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ 'అనరాక్' తన తాజా నివేదికలో వెల్లడించింది. గత మూడు నెలలుగా అన్ని ప్రధాన మెట్రో నగరాల్లో భూముల క్రయవిక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయని, ఏప్రిల్-జూన్ త్రైమాసికం (క్యూ-2)లో మొత్తంగా 325 ఎకరాలకు సంబంధించిన 25 లావాదేవీలు మాత్రమే జరిగాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ 'అనరాక్' తన తాజా నివేదికలో వెల్లడించింది. ధరల పెరుగుదల, సార్వత్రిక ఎన్నికలే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నది. నిరుడు ఇదే సమయంలో దేశవ్యాప్తంగా 721 ఎకరాలకు సంబంధించిన 29 లావాదేవీలు జరిగినట్టు తెలిపింది. ప్రస్తుతం లావాదేవీల సంఖ్యలో బెంగళూరు అగ్రగామిగా నిలిచిందని, ఈ ఏడాది ఏప్రిల్-జూన్ మధ్య ఆ నగరంలో 114 ఎకరాలకు సంబంధించిన 9 వేర్వేరు లావాదేవీలు జరిగాయని 'అనరాక్' గ్రూప్ రీజినల్ డైరెక్టర్, రిసెర్చ్ అండ్ అడ్వైజరీ హెడ్ ప్రశాంత్ ఠాకూర్ వెల్లడించారు. ఇదే సమయంలో గుర్గావ్‌లో 7 లావాదేవీల ద్వారా 77.5 ఎకరాలు, ముంబైలో 2 లావాదేవీల ద్వారా 4.52 ఎకరాలు, హైదరాబాద్‌లో 1 లావాదేవీ ద్వారా 48 ఎకరాలు, పుణెలో 2 లావాదేవీల ద్వారా 27.5 ఎకరాలు, చెన్నైలో 1 లావాదేవీ ద్వారా 27 ఎకరాలు, థానేలో 2 లావాదేవీల ద్వారా 24.95 ఎకరాలు, అహ్మదాబాద్‌లో 1 లావాదేవీ ద్వారా కేవలం 1.37 ఎకరాల విక్రయాలు జరిగినట్టు వివరించారు.

# కవితతో కేటీఆర్ ములాఖత్.

-అనారోగ్యంతో బాధపడుతున్న చెల్లెల్ని చూసి కేటీఆర్ భావోద్వేగం

-కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ ఆగస్టు 5కు వాయిదా



న్యూఢిల్లీ, : తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. సోమవారం ఉదయం జైలుకు వెళ్లి కవితతో ములాఖత్ అయ్యారు. కవిత వారం, పది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత మంగళవారం ఆమె అస్వస్థతకు గురికావడంతో జైలు వైద్యుల సూచనల మేరకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ హాస్పిటల్‌కు తరలించి వైద్య చికిత్స అందించారు. అనంతరం కోర్టు అనుమతితో కవితకు జైలు అధికారులు శుక్రవారం ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు చేయించారు. ఈ నేపథ్యంలో ఆమెను పరామర్శించేందుకు ఆదివారమే కేటీఆర్ ఢిల్లీ వచ్చారు. న్యాయ నిపుణులతో చర్చించామని, తప్పకుండా బెయిల్ వస్తుందని ధైర్యం చెప్పినట్టు తెలిసింది. ఆమెను చూసి కేటీఆర్ భావోద్వేగానికి గురైనట్టు తెలిసింది. ఆమె తన ఆరోగ్య, మానసిక పరిస్థితి గురించి వివరించినట్టు సమాచారం. ఆమె బెయిల్ పిటిషన్‌పై విచారణను రౌస్ అవెన్యూ కోర్టు ఆగస్టు 5కు వాయిదా వేసింది. ఆమెతో పాటు మరో నలుగురి ప్రమేయంపై సీబీఐ అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకుంటున్నట్టు ప్రకటించింది. 26న విచారణ చేపడతామని తెలిపింది.

**పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్!**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఆ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించే పనిలో ఉంది. ఈ విషయమై కేటీఆర్ రెండు రోజులుగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు పిరాయింపులపై హైకోర్టులో దాఖలైన పిటిషన్లపై తీర్పు వచ్చే వరకు వేచిచూడాలా? లేక ముందే సుప్రీంకోర్టును ఆశ్రయించాలా అనే అంశాలపై చర్చిస్తున్నారు. న్యాయవాదులు సూచిస్తే రెండుమూడు రోజుల్లో బీఆర్ఎస్ తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని యోచిస్తున్నారు.

# ఆహారం కావాలంటే సైనికుల లైంగిక వాంఛలు తీర్చాల్సిందే

## సూడాన్‌లో మహిళల దుస్థితి



అక్కడ పట్టెడన్నం తినాలన్నా మహిళలు భయానక అనుభవం చవిచూడాల్సిన పరిస్థితి. సైనికుల లైంగిక వాంఛలు తీరిస్తేనే వారికి ఆహారం లభిస్తుంది. ఆఫ్రికా దేశమైన సూడాన్‌లోని ఒమ్దుర్‌మన్ పట్టణంలోని కొందరు మహిళల దుస్థితి ఇది. ది గార్డియన్ పత్రిక దీనిపై కథనం ప్రచురించింది. ఈ పట్టణంలో జరుగుతున్న అంతర్యుద్ధం వల్ల చాలామంది పారిపోగా.. దాదాపు 24 మంది మహిళలు వారి కుటుంబాలతో సహా చిక్కుకుపోయారు. ఇక్కడ ఆహారం కేవలం సైన్యం వద్ద మాత్రమే లభిస్తోంది. ఇంట్లోని వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు ఆహారం తీసుకొనేందుకు వచ్చిన మహిళలతో సైనికులు లైంగిక వాంఛలు తీర్చుకొంటున్నారు. ఈ విషయాన్ని బాధిత మహిళలే స్వయంగా మీడియాకు వెల్లడించారు. గతేడాది ఏప్రిల్ నెలలో అంతర్యుద్ధం మొదలైన తొలినాళ్ల నుంచే ఈ పరిస్థితి నెలకొంది.

# జగన్ చిందులు



అమరావతి, : అసెంబ్లీ ప్రాంగణంలో వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పోలీసు అధికారులపై రెచ్చిపోయారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల మొదటి రోజునే తన అసహనాన్ని ప్రదర్శించారు. పోలీసు అధికారిని ఏకవచనంతో, పేరు పెట్టి పిలిచి మరీ హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం జగన్ అధికారిక హోదా 'ఎమ్మెల్యే' మాత్రమే. ప్రతిపక్షనేత హోదా కూడా లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు మినహా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల వాహనాలను అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించరు. ప్రతిపక్ష నేత హోదాలేని జగన్ వాహనాన్ని సోమవారంభద్రతా సిబ్బంది అసెంబ్లీ నాలుగో నంబరు గేటు వద్ద నిలిపివేశారు. ఆ తర్వాత వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి జగన్ నల్ల కండువాలు ధరించి, ప్లకార్డులతో ప్రదర్శనగా వెళు_ండగా అడ్డుకున్నారు. వాటికి అనుమతి లేదని స్వాధీనం చేసుకున్నారు. ప్లకార్డులను, పేపర్లను లాగేసుకున్నారు. దీంతో జగన్ ఆగ్రహంతో ఊగిపోయారు. ప్లకార్డులు చించే అధికారం ఎవరిచ్చారని భద్రతా సిబ్బందిని నిలదీశారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని.. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసు అధికారి చొక్కాకు ఉన్న నేమ్‌ప్లేట్‌ను చూస్తూ.. 'మధుసూదనరావ్! గుర్తుపెట్టుకో.. ఎల్లకాలం ఇలాగే ఉండదు' అని ఏకవచనంతో హెచ్చరించారు. అనంతరం తన వాళ్లతో కలిసి సభలోకి వెళ్లారు. గవర్నర్ ప్రసంగం ముగియకముందే జగన్ బయటకు వచ్చేశారు. మండలిలో వైసీపీ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గదిలోకి వెళ్లి కూర్చున్నారు. గవర్నర్ ప్రసంగం ముగిసి.. వెళ్లిపోయాక జగన్ బయటకు వచ్చారు. ఈలోపు.. అసెంబ్లీ ప్రాంగణంలోకి జగన్ వాహనాన్ని రప్పించే విషయమై భద్రతా సిబ్బంది శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌ను సంప్రదించారు. ఆయన మాజీ సీఎం కాబట్టి వాహనాన్ని అనుమతించాలని సిబ్బందిని మంత్రి ఆదేశించారు. లోపలిదాకా వాహనం రావడంతో... జగన్ అందులో కూర్చుని వెళ్లిపోయారు.

ఆయన పేరు మధుసూదన్‌రావు కాదు

అసెంబ్లీ గేటు ముందు పోలీసు అధికారికి జగన్ వార్నింగ్ ఇవ్వడం సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. మధుసూదనరావు అని జగన్ సంబోధించిన పోలీసు అధికారి పేరు సుధాకరరావు. తననూ, తన వెంట వస్తున్న ఎమ్మెల్యేలను అడ్డుకున్నారన్న ఆవేశంతో సుధాకరరావును మధుసూదనరావుగా పేర్కొంటూ వార్నింగ్ ఇచ్చారు. 'పేపర్లు గుంజుకొని మీ ఇష్టం వచ్చినట్లుగా చేసే అధికారం ఎవరిచ్చారు? మధుసూదనరావ్! గుర్తుపెట్టుకో.. ఎల్లకాలం ఇలాగే ఉండదు' అని హెచ్చరించారు. 'మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. నీ టోపీపై ఉన్న సింహాలకు అర్థమేంటో తెలుసా? అధికారంలో ఉన్నవారికి సెల్యూట్ కొట్టడం కాదు.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మీరు ఉన్నారు గుర్తు పెట్టుకోండి' అని జగన్ ఊగిపోయారు.

# బాసర ట్రిపుల్-ఐటీకి గంజాయి బెడద

-నాందేడ్ నుంచి యథేచ్ఛగా సరఫరా

-జాబితాలో గురునానక్, కలనరీ, సీబీఐటీ..

-ఇండస్, జోగిపేట జేఎన్‌టీయూ కాలేజీలు

-పట్టుబడ్డ వారిలో ఉస్మానియా వైద్యులు

-వారిపై చర్యలకు ఎంసీఐకి లేఖలు

-టీజీ న్యాబ్ చీఫ్ సందీప్ శాండిల్య



హైదరాబాద్, : రాష్ట్రంలోని ప్రముఖ కాలేజీలు డ్రగ్స్‌కు అడ్డాగా మారుతున్నాయి. జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలవుతున్నారు. హైదరాబాద్‌తోపాటు.. పలు జిల్లాల్లో ఈ పరిస్థితి నెలకొంది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో(టీజీ న్యాబ్) వరుస దాడుల్లో విస్తుబోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో.. ఇకపై కార్పొరేట్, ప్రముఖ స్కూళ్లలోనూ డ్రగ్స్‌ను పసిగట్టే శునకాలతో తనిఖీ చేయాలని నిర్ణయించినట్లు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. కొన్ని రోజులుగా టెక్నికల్/హ్యూమన్ ఇంటెలిజెన్స్, ఇతర మార్గాల్లో సమాచారం సేకరించి, పలు కాలేజీలు, పబ్బులు, ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేసినట్లు ఆయన వివరించారు. "ఇంత కాలం డ్రగ్స్ దొరికిన కాలేజీల పేర్లను గోప్యంగా పెట్టాం. కాలేజీల్లో యాంటీ డ్రగ్స్ కమిటీ(ఏడీసీ)లను ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ వస్తున్నాం. టీజీ న్యాబ్ ఏర్పాటై ఏడాది కావొస్తున్నా.. కాలేజీల యాజమాన్యాల్లో దిద్దుబాటు చర్యలు లేకపోవడంతో వాటి పేర్లను బయట పెడుతున్నాం" అని ఆయన వెల్లడించారు. సింబయోసిస్ కాలేజీల్లో 25 మంది విద్యార్థులు డ్రగ్స్, గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారని, వారికి కౌన్సెలింగ్ ఇచ్చి, తల్లిదండ్రులకు సమాచారం అందజేశామని సందీప్ శాండిల్య వివరించారు. "గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో 15 మంది విద్యార్థులు, కుందన్‌బాగ్‌లోని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియాలో నలుగురు, చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ)లో ఒక విద్యార్థికి డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్ వచ్చింది. బాసర ట్రిపుల్-ఐటీలో కొందరు విద్యార్థులు గంజాయి, ఇతర మత్తుపదార్థాలతో పట్టుబడ్డారు. అయితే.. ట్రిపుల్-ఐటీకి మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి సరఫరా అవుతున్నట్లు గుర్తించి, ఆ లింకులను కట్ చేశాం. జోగిపేట జేఎన్‌టీయూలో ముగ్గురు గంజాయి, ఇతర మత్తుపదార్థాలతో చిక్కారు. ఇండస్ స్కూల్, సీబీఐటీలో ఈ-సిగరెట్లను విక్రయిస్తున్న జాఫర్, అహ్మద్ అనే వ్యక్తులను అరెస్టు చేశాం. ఇంతకాలం విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా కాలేజీల పేర్లను గోప్యంగా పెట్టాం" అని ఆయన వెల్లడించారు. కాగా.. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో ఆరుగురు వైద్యులు కూడా మాదకద్రవ్యాలను సేవిస్తూ పట్టుబడ్డారని, వారిపై తదుపరి చర్యల కోసం భారత వైద్య మండలి(ఎంసీఐ)కి లేఖ రాసినట్లు టీజీ న్యాబ్ అధికారులు తెలిపారు.

# కృష్ణా నది పొడవునా కొనసాగుతున్న వరద ప్రవాహం

హైదరాబాద్: పరీవాహక ప్రాంతం(బేసిన్)లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణానది జలకళ సంతరించుకుంది. ప్రధాన పాయతోపాటు ఉప నదులు కూడా పరవళ్లు తొక్కుతున్నాయి. ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లు ఇప్పటికే నిండుకుండలా మారడంతో వచ్చిన వరదను వచ్చినట్టుగా దిగువకు వదిలేస్తున్నారు. ఆ వరద అంతా జూరాలకు వస్తుండగా.. 37 గేట్లు ఎత్తేసి నీటిని విడుదల చేస్తున్నారు. అలా కృష్ణమ్మ పరుగుపరుగున శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరుతోంది. మరోవైపు కృష్ణా ప్రధాన ఉప నది తుంగభద్రలో వరద ఉధృతి పెరిగింది. తుంగభద్ర డ్యామ్ నిండుకుండలా మారింది. ఎగువ నుంచి మరింత వరద వస్తుండటంతో.. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు గేట్లు ఎత్తి నీటిని వదలడం ప్రారంభించారు. నీటి విడుదలను క్రమేణా పెంచుతామని, నదీ తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జల వనరుల శాఖ అధికారులకు తుంగభద్ర బోర్డు సమాచారం ఇచ్చింది. తుంగభద్ర డ్యామ్ నుంచి విడుదలవుతున్న నీళ్లు సుంకేశుల బరాజ్ మీదుగా శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరుతాయి. ఇటు జూరాల నుంచి, అటు సుంకేశుల నుంచి వచ్చే ప్రవాహాలతో.. శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద భారీగా పెరగనుంది.



**సాగర్ ఎడమ కాల్వ కట్టకు బుంగ**

నడిగూడెం: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామాపురం సమీపాన సాగర్ ఎడమ కాల్వ కట్టకు ఆదివారం రాత్రి బుంగ పడింది. కట్టతోపాటు, కాల్వ లైనింగ్ కూడా కోతకు గురైంది. దీంతో అధికారులు కృష్ణానగర్, చాకిరాల వంతెనల వద్ద రాకపోకలను నిలిపివేస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. బుంగపడిన చోట కంచె ఏర్పాటు చేశారు. గతంలో ఏర్పడిన చిన్న బుంగ ప్రస్తుతం పెద్దగా మారి, కట్ట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందని రైతులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కాల్వ కట్టలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# నిర్మలా సీతారామన్ రికార్డు, ఆశలకు రెక్కలొచ్చేనా



న్యూఢిల్లీ: మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం తొలి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతోంది. మంగళవారం ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. గతంతో పోలిస్తే బీజేపీకి లోక్‌సభ స్థానాలు తగ్గడం, త్వరలో పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ బడ్జెట్‌లో జనాకర్షక నిర్ణయాలు ఉండవచ్చనే అంచనాలు ఉన్నాయి. ఆయుష్మాన్ భారత్ కింద ఆరోగ్య బీమా లబ్ధిదారులు, బీమా మొత్తం పెంపు, ఆదాయపు పన్ను విషయంలో ఉపశమనాలు సహా సామాజిక, సంక్షేమ వ్యయాలను పెంచే అవకాశాలున్నాయి. కొత్త పద్దులో అభివృద్ధి, సంక్షేమాల మధ్య ప్రభుత్వం సమతూకం పాటించాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు, ఈ బడ్జెట్‌పై చాలా రాష్ట్రాలు ఆశలు పెట్టుకున్నాయి. ఇక, మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలైతే నిధుల కేటాయింపులపై మరిన్ని ఆశలు పెట్టుకున్నాయి. అయితే, పార్లమెంటులో ఎక్కువ సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పనున్నారు. నిర్మలా సీతారామన్ 2019, మే 30 నుంచి ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్నారు. ఆమె ఇప్పటి వరకు వరుసగా ఏడుసార్లు పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. గతంలో వరుసగా ఆరుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగా మొరార్జీ దేశాయ్ పేరు మీదున్న రికార్డును నేటితో నిర్మలా సీతారామన్ చెరిపేయనున్నారు. మరోవైపు, సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలా సీతారామన్‌పైనే ఉంది. 2020 ఫిబ్రవరి 1 బడ్జెట్‌ను బడ్జెట్ ప్రవేశపెడుతూ 2 గంటల 40 నిమిషాలు ప్రసంగించారు కాగా, మంగళవారం ఉదయం 9 గంటలకు ఆర్థిక శాఖ కార్యాలయం నుంచి రాష్ట్రపతి భవన్‌కు వెళ్లనున్నారు మంత్రి నిర్మలా సీతారామన్. 9.30 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం కానున్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు పార్లమెంటుకు చేరుకుంటారు. మంగళవారం ఉదయం 10.15 గంటలకు కేంద్ర కేబినెట్ సమావేశం కానుంది. కేంద్ర మంత్రివర్గ సమావేశం అనంతరం ప్రధాని నరేంద్ర మోడీతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీ అనంతరం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీడియా సమావేశం నిర్వహించే అవకాశం ఉంది.

ఆర్థిక సర్వే ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్? ఆర్థిక సర్వే 2023-24ను సోమవారం లోక్?సభలో ప్రవేశపెట్టారు. సర్వే వివరాలను వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను దేశ వాస్తవ జీడీపీ 6.5-7 శాతం వరకు వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. బడ్జెట్ 2024-25లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై చాలా నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. దాదాపు 11 దశల్లో దీనిపై చర్చలు జరిగాయని తెలిపారు. ముఖ్యంగా 63 నేరాలను డీక్రిమినలైజేషన్ చేయడం వల్ల ప్రస్తుతం కంపెనీలు సమర్థంగా కొనసాగుతున్నాయని ఆమె వివరించారు.

# ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫం మరియు శ్లేష్మం మాయం



ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫం మరియు శ్లేష్మం మాయం.. ఈ రోజు ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫం మరియు శ్లేష్మం తొలగించుకోవటానికి కొన్ని ఇంటి చిట్కాలను తెలుసుకుందాం. ఊపిరితిత్తులలో కఫం మరియు శ్లేష్మం ఉన్నప్పుడు ఊపిరి తీసుకోవటం చాలా కష్టం అవుతుంది. దీని కారణంగా ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయి. మన శరీరంలోని టాక్సిన్లను బయటకు తీయడంలో ఊపిరితిత్తులు సహాయపడతాయి. మన శరీరం ఎప్పుడు ఆరోగ్యంగా ఉండాలంటే, ఊపిరితిత్తులు బాగా పనిచేయాలి. ఆక్సిజన్ ఊపిరితిత్తుల నుండి ఫిల్టర్ చేసిన తర్వాత మాత్రమే శరీరంలోని ప్రతి భాగానికి చేరుకుంటుంది. కాబట్టి ఊపిరితిత్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం. ప్రతి రోజు ఆవిరి పట్టాలి. ఆవిరి పట్టే నీటిలో పసుపు,తులసి ఆకులను వేయాలి. ఉదయం సమయంలో తేనె,నిమ్మరసం గంటలో రెండు సార్లు తీసుకోవాలి. శ్వాసకు సంబందించి వ్యాయామాలు చేయాలి. అలాగే రాత్రి పడుకున్నప్పుడు కాళ్ళ కింద ఎత్తు పెట్టుకోవాలి. ఇలా చేస్తే కేవలం వారంలో రోజుల్లోనే కఫం,శ్లేషం తగ్గి ఊపిరితిత్తులు శుభ్రం అవుతాయి. తులసి ఆకులలో పొటాషియం, ఐరన్, క్లోరోఫిల్, మెగ్నీషియం, కెరోటిన్ మరియు విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి రోజూ 4-5 తులసి ఆకులు తినడం వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా మరియు శుభ్రంగా ఉండటానికి తులసి తీసుకోవచ్చని ఆయుర్వేద వైద్య నిపుణులు చెప్పుతున్నారు. గమనిక:ఈ ఆర్టికల్ లో పేర్కొన్న అంశాలు, సూచనలు కేవలం మీకు అవగాహన కల్పించడం కోసమేనని గమనించగలరు. వీటిని వైద్య సలహాగా భావించకూడదు.

# సబ్ కలెక్టర్ ఆఫీసులో అగ్నిప్రమాదం, సీఎం చంద్రబాబు సీరియస్,



ఆంధ్రప్రదేశ్ లోని అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి మంటలు వ్యాపించి కీలకమైన రికార్డులు కాలిపోయాయి. ఈ ఘటనను సోమవారం పరిశీలించిన డీజీపీ ద్వారకా తిరుమలరావు ఇది ప్రమాదం కాదని, కావాలనే కొందరు నిప్పంటించి ఉంటారనే అనుమానాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఎవరో ఉద్దేశపూర్వకంగా కాల్చేశారని, దీనివెనుక పెద్ద కుట్ర ఉన్నట్లు అర్థమవుతుందని డీజీపీ ద్వారకా తిరుమలరావు అనుమానం వ్యక్తం చేశారు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి 11.24 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. సబ్ కలెక్టర్ కార్యాలయంలోని 22ఏ సెక్షన్‌లో మంటలు వ్యాపించాయి. దాదాపు 25 విభాగాల్లోని రన్నింగ్ ఫైళ్లు దగ్ధమయ్యాయి. అయితే అగ్నిప్రమాదానికి కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణం అని తొలత భావించినప్పటికీ అది నిజం కాదని పోలీసుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయ్యింది. ఈ ఘటనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు హెలికాప్టర్‌లో డీజీపీ ద్వారకా తిరుమలరావు, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ సోమవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. దాదాపు మూడు గంటల పాటు డీజీపీ సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో, ఆ పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు. చివరకు ఇది ప్రమాదం కాదని, ఉద్దేశ్యపూర్వకంగా జరిగిన సంఘటన అని డీజీపీ ద్వారాక తిరుమలరావు తేల్చారు. ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, పుంగనూరు వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించిన భూముల వ్యవహారాలతో ముడిపడిన ఫైళ్లు అక్కడే ఉండటం, అత్యంత కీలకమైన నిషేధిత భూముల జాబితా సెక్షన్‌లోనే మంటలు వ్యాపించడం అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని టీడీపీ సీనియర్ నాయకుడు పట్టాబి ఇప్పటికే అనుమానాలు వ్యక్తం చేశారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాయలంలో జరిగిన అగ్నిప్రమాదంలో కీలక ఫైళ్ల దగ్ధంపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై చంద్రబాబుఒక్కరోజులోనే మూడు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. చంద్రబాబు స్వయంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అగ్నిప్రమాదంపై ఆరా తీశారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగి అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని డీజీసీ ద్వారకా తిరుమలరావు స్వయంగా పరిశీలించిన కొన్ని గంటల్లోనే పోలీసులు అలర్ట్ అయ్యారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న ఆర్డీఓ హరిప్రసాద్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఆర్డీఓ హరిప్రసాద్ నివాసం ఉందని, అగ్ని ప్రమాదం జరిగిందని తెలిసినా ఆ విషయాన్ని కలెక్టర్ కు, ఉన్నతాదికారులకు సమాచరం ఇవ్వకుండా ఆర్డీఓ హరిప్రసాద్ నిర్లక్షం చెయ్యడం అనేక అనుమానాలకు దారితీస్తోందని డీజీపీ ద్వారకా తిరుమలరావు స్వయంగా మీడియాకు చెప్పారు. ఇదే సమయంలో గతంలో మదనపల్లె ఆర్డీఓగా పని చేసిన మురళి కూడా ఆదివారం మదనపల్లెలో ప్రత్యక్షం కావడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. గతంలో ఆర్డీఓగా పని చేసిన మురళి మదనపల్లె చేరుకుని ప్రస్తుత ఆర్డీవో హరిప్రసాద్ ను కలిసి చర్చలు జరపడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. ప్రమాదం జరిగిన రోజు పాత ఆర్డీఓ మురళి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారని పోలీసుల విచారణలో వెలుగు చూసింది. మొత్తం మీద ఆర్డీఓలు మురళి, హరిప్రసాద్ ను పోలీసు అధికారులు మదనపల్లెలోని రహస్య ప్రాంతంలో విచారణ చేస్తున్నారు.

# మీ పిల్లల చదువు సమయాన్ని నిర్ణయించండి

పిల్లలున్న ఇంట్లో ఏ సమస్య ఉండదని చెప్పండి . పిల్లలుంటే ఇల్లంతా నిండుగా ఉంటుంది కాబట్టి ఇంటి నిండా పిల్లలే ఉండాలి అని పెద్దలు చెప్పేవారు. కానీ నేటి బాలలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.

పిల్లలు అల్పాహారం తినకపోవడమే పెద్ద సమస్య.

### ఇది అందరి ఇంటి సమస్య.

ఇటీవల ఈ తలనొప్పితో కొన్ని సమస్యలు వచ్చాయి. మొబైల్ ఫోన్లు వాడటం, టీవీ చూడటం, వీడియో గేమ్‌లలో మునిగితేలడం వల్ల ఈ సమస్యను ఎలాగైనా తగ్గించుకోవచ్చు అనుకున్నా, అంతకంటే పెద్ద సమస్య ఉంది. పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టరు. అవును, పిల్లలు చదువుపై శ్రద్ధ చూపడం లేదన్నది తల్లిదండ్రులందరి ఫిర్యాదు, ముఖ్యంగా తల్లులది. ఇప్పుడు అధిక ఫీజులు చెల్లించి పాష్ స్కూళ్లలో పిల్లలను చేర్పిస్తున్నారు. కానీ పిల్లలు ఏంట్రా చదవడం మీద శ్రద్ధ పెట్టరు. పరీక్షల విషయానికి వస్తే పిల్లల కంటే తల్లులు ఎక్కువ ఒత్తిడికి గురవుతారు. అయితే పిల్లలు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలంటే ఏం చేయాలి? వారు చదువుపై మరింత శ్రద్ధ పెట్టాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం.

### మీరు పిల్లల చదువులో నిమగ్నమై ఉంటారు

పిల్లలకు చదువులో పెద్దగా ప్రమేయం ఉండదు. ఆసక్తి లేదు అంటే మీరు కూడా వారి చదువులో పాలుపంచుకోవాలి. వారు చదవడానికి కూర్చున్నప్పుడు, మీరు కూడా చదవాలి. అతని పుస్తకం చదవడం అలవాటు చేసుకోండి. మీరు చదివి వాటిని అర్థం చేసుకోవడానికి పని చేయండి.

రీడింగ్‌ల మధ్య విరామం తీసుకునేలా మిమ్మల్ని మీరు ప్రోత్సహించుకోండి

పిల్లలు చదువుకునేటప్పుడు విశ్రాంతి తీసుకునేలా ప్రోత్సహించండి. విరామం తీసుకోకుండా చదువుపై ఎక్కువగా దృష్టి సారిస్తే వారిలో ఆసక్తి తగ్గిపోవచ్చు. విరామం తీసుకోవడం ద్వారా, వారు మళ్లీ ఉత్సాహంతో చదవడంపై దృష్టి పెట్టవచ్చు. పిల్లలు రోజంతా చదవలేరు, కాబట్టి వారు ఏమి చదవాలనుకుంటున్నారో మీరు నిర్ణయించుకోవాలి, ఇది క్షణంలో చదవడం కాదు. బదులుగా ప్రతిరోజూ ఒకసారి చదవాలి. ఆ సమయం ఏమిటో నిర్ణయించుకోండి. ఈ సమయంలో తప్ప ఇతర సమయాల్లో చదవమని ఒత్తిడి చేయవద్దు.

### వారు చదవడానికి ఏమి అవసరమో తెలుసుకోండి

మీ పిల్లలు చదవడానికి ఎక్కువ సమయం కేటాయించకపోతే, వారు ఏదో కోల్పోయినట్లు వారు భావిస్తారు. వారి చదువుకు అనుబంధంగా ఏవైనా అవసరమైన మెటీరియల్స్ అవసరమైతే, వారికి ఇవ్వండి. అంటే చదవడానికి కూర్చోండి, వాళ్లకి టేబుల్, కుర్చీ వగైరా ఇచ్చి, చదివే వాతావరణాన్ని కల్పించాలి.

పిల్లలతో స్నేహంగా ఉండండి

మీరు పిల్లలతో స్నేహంగా ఉంటే, వారు మిమ్మల్ని అధిగమించలేరు. దానికితోడు భయపెట్టి, భయపెట్టి చదువుకోమని చెప్పే పరిస్థితి లేదు. కాబట్టి మీరు కూడా గురువుగా భావించి వారిని కొట్టి బోధించకండి, స్నేహితులుగా వారితో ఉంటూ వారు నేర్చుకోవలసిన వాటిని వారికి వివరించండి.

# తల్లిదండ్రులకు శుభవార్త.. పిల్లల కోసం కొత్త పథకం..!

బడ్జెట్ 2024-25లో తల్లిదండ్రులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తమ పిల్లల భవిష్యత్‌పై చింత లేకుండా ఉండేందుకు సరికొత్త పథకం ప్రకటించింది. పిల్లవాడు వాత్సల్య పేరుతో మైనర్ల కోసం జాతీయ పెన్షన్ పథకాన్ని ప్రకటించింది. మైనర్ పిల్లలు పెద్దవారైన తరువాత అంటే 18 ఏళ్లు వచ్చిన తర్వాత ఈ ప్లాన్ సాధారణ కి మారుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పెన్షన్ ప్లాన్‌ను ముందుగానే తీసుకోవచ్చు. వాత్సల్య పథకం.. తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడానికి సహకరిస్తుంది.

### వాత్సల్య అంటే ఏమిటి?

వాత్సల్య అనేది మైనర్ పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం. ఈ పథకంలో తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లల భవిష్యత్ సురక్షితంగా ఉండేందుకు ఇప్పటి నుంచే పెట్టుబడి పెట్టొచ్చు. పిల్లలకి 18 ఏళ్లు వచ్చిన తర్వాత ఈ పథకం సాధారణ కి మారుతుంది. ఈ పథకం కాల వ్యవధి ముగిసిన తరువాత వారికి ప్రతి నెల పెన్షన్ అందుతుంది. ప్రజలు తమ పదవీ విరమణ తరువాత.. ఆర్థిక అవసరాలను చూసుకోవడానికి పెన్షన్ రూపంలో ఆదాయం పొందడానికి కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా పదవీ విరమణ అనంతరం నెలవారీ పెన్షన్‌ను అందుకోవచ్చు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం - 2013 ప్రకారం కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తుంది. ఎన్‌పీఎస్ పథకంలో చేరాలంటే.. భారతదేశ పౌరులై ఉండాలి. నాన్ రెసిడెంట్ అయినా.. ఓవర్సీస్ సిటిజన్ అయినా.. ఇండియన్ మెంబర్షిఫ్ ఉంటే.. ఎన్‌పీఎస్ అకౌంట తెరువొచ్చు. ఇక 18 నుంచి 70 ఏళ్ల వయస్సు మధ్య ఉండాలి. ద్వారా ఆన్‌లైన్‌లో ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు.




# ఏపీకి బడ్జెట్‌లో కేటాయింపులపై సంతృప్తి

ఆంధ్రప్రదేశ్కు బడ్జెట్లో ప్రాధాన్యం దక్కింది. అమరావతికి రూ. పదిహేను వేల కోట్లు ప్రకటించడంతో పాటు పోలవరం ప్రాజెక్టు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ప్రకటించారు. పోలవరానికి పెట్టే ప్రతి ఖర్చు నాబార్డు ద్వారా రీఎంబర్స్ చేస్తారు కాబట్టి బడ్జెట్ లో ప్రత్యేకంగా ఎంత మొత్తం అని చెప్పలేదు. ఇంకా ఏపీకి పారిశ్రామిక కారిడార్లు కూడా ప్రకటించారు. ఈ కేటాయింపులపై టీడీపీ నేతలు సంతృప్తి ప్రకటించారు. అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. కేంద్ర బడ్జెట్లో ఏపీకి ప్రత్యేక సాయం ప్రకటించడంపై మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సంతృప్తి వెలిబుచ్చారు. ఏపీ ఆశించినవన్నీ కేంద్ర బడ్జెట్లో పొందుపరిచారన్నారు. అమరావతికి రూ. 15 వేల కోట్లు ఇవ్వడంతో రాజధాని పనులను పరుగులు పెడతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో కేంద్రం మరోసారి స్పష్టంగా హామీ ఇవ్వడం .. ఆగిపోయిన వెనుకబడిన ప్రాంతాలకు నిధులిస్తామని చెప్పడం రాష్ట్ర ప్రగతికి తొడ్పడుతుందని విశ్లేషించారు. ఏ ఏపీలో పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనకు ఆర్థిక సాయం ఇవ్వడం వల్ల పారిశ్రామికాభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలు పుంజుకునేలా కేంద్ర బడ్జెట్ లఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా కేటాయింపులు చేశారనితాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతోషం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి కృతజ్ఞతలుతెలిపారు. వెనుకబడిన ప్రాంతాలకు రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించారని దీని వల్ల అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రేదేశ్ కు కేంద్రం ప్రత్యేక సాయం చేయడంపై జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి ( సంతోషం వ్యక్తం చేశారు. జనసేన తరపున కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన జారీ చచ్చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అమరావతికి రూ. 15 వేల కోట్లు ఇస్తామని ప్రకటించారని.. పోలవరం ప్రాజెక్టుకు 200 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో పూర్తి ఖర్చు కేంద్రం భరిస్తుందని చెప్పారని .. ..దేశానికి ఆహార భద్రత కల్పించాలంటే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలి అని కేంద్ర మంత్రి చెప్పారని గుర్తు చేశారు. ఇవన్నీ ఏపీకి ఎంతో మేలు చేస్తాయన్నారు.



# రుణ మాఫీ అమలు ప్రక్రియలో తాజాగా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పంటరుణాల మాఫీ ప్రక్రియలో రైతుల సందేహాలను నివృత్తి చేసే వ్యవస్థ లేకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. రుణమాఫీ పొందిన రైతుల జాబితా తప్ప వ్యవసాయ శాఖ వద్ద మరే సమాచారం లేదు. వ్యవసాయశాఖను భాగస్వామిగా చేసిన ప్రభుత్వం... వ్యవసాయాధికారి (ఏవో), వ్యవసాయ విస్తీర్ణ అధికారి(ఏఈవో)లకు లాగిన్ ఇచ్చింది. రైతులు తమ క్లస్టర్ ఏఈవో లేదా మండల వ్యవసాయాధికారిని కలిసి ఆధార్ నంబర్ చెబితే రుణం మాఫీ అయ్యిందా ? లేదా? అనే వివరాలను మాత్రం అందించే ఏర్పాట్లు చేశారు. ఒక వేళ రుణం మాఫీ కాని పక్షంలో ఆ సమస్యను ఎలా పరిష్కరించాలనే సమాచారం మాత్రం వ్యవసాయ శాఖ వద్ద లేదు. గతంలోనూ రుణమాఫీ కానివారి కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినా అది పూర్తిస్థాయిలో పనిచేయక పోవడంతో అనేక మందికి అర్హత ఉన్నా, రుణమాఫీ ఫలాలు దక్కలేదు. జిల్లాలో తొలి విడతలో రూ.లక్ష వరకు పంట రుణం మాఫీ చేయగా... 44,469 మందికి రూ.228 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రెండో విడతలో రూ.1.50లక్షల వరకు, చివరి దశలో రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, తొలి విడతలోనే రూ.లక్ష వరకు బకాయి ఉన్న అనేక మందికి పంట రుణాలు మాఫీకానట్లు తెలుస్తోంది. తమకు రూ.లక్ష లోపు రుణం ఉన్నా... జాబితాలో తమ పేర్లు లేవని కొంత మంది రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయానికి, బ్యాంకులకు వెళ్లి ఫిర్యాదు చేసినా ఎక్కడ కూడా సరైన సమాధానం దొరకడం లేదు. బ్యాంకుల నుంచి ప్రభుత్వం నేరుగా రైతుల వివరాలు, వారి బాకీ సమాచారాన్ని మాత్రమే సేకరించింది. రేషన్ కార్డును ఒకే కుటుంబంలోని రైతులు లబ్ధి పొందుతున్నారా లేదా అని ప్రామాణికంగా తీసుకున్నారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరు ముగ్గురికి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ఉంటే వారి కుటుంబం మొత్తానికి రూ.2 లక్షల వరకు మాఫీ వర్తించాలి. కానీ ఒక్కరే కుటుంబ సభ్యుని పేరు జాబితాలో రావడం ఇతరుల పేర్లు లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



# శ్రావణ మాసంలో కొన్ని వింత సంప్రదాయాలు అద్భుతం

నేడు భారతదేశం భిన్నత్వంతో నిండిన దేశం. అనేక సమాజాలలో వివిధ ఆచారాలు ఉన్నాయి. ఇప్పుడు ఉత్తరాదిలో శ్రావణ మాసంలో హిందూ మతానికి చెందిన వారు అనేక జటాపాలు చేస్తారు. ఈ మాసంలో సాత్విక ఆహారం తీసుకుంటారు. చాలా ఆచారాలు కూడా చాలా విచిత్రంగా ఉంటాయి. శ్రావణ సమయంలో, భారతదేశంలోని ఒక గ్రామంలో మహిళలు ఐదు రోజులు బట్టలు ధరించరు. ఇంతమంది మహిళలు ఇలా చేయడానికి కారణం కూడా కాస్త విచిత్రమే. ఈ ఊరిలో మగవాళ్ళకి వేరే నియమాలు ఏమైనా ఉన్నాయా? చూద్దా హిమాచల్ ప్రదేశ్‌లోని మణికర్ణ లోయలోని ఓ గ్రామంలో ఓ వింత ఆచారం ఉంది. పిని అనే గ్రామం వేల ఏళ్లుగా ఓ వింత సంప్రదాయాన్ని అనుసరిస్తోంది. శ్రావణ మాసంలో ఐదు రోజులు గ్రామ మహిళలు దుస్తులు ధరించరు. అందువల్ల, ఐదు రోజుల పాటు ఈ గ్రామంలోకి బయటి వ్యక్తులు ప్రవేశించడం నిషేధించబడింది.

మహిళలు ఇలా ఎందుకు ప్రవర్తిస్తారు?

హిమాచల్ ప్రదేశ్‌లోని ఈ గ్రామ చరిత్ర చాలా పురాతనమైనది. కాబట్టి ఇక్కడి సంప్రదాయం విశిష్టమైనది. ఈ గ్రామంలోని మహిళలు శ్రావణ మాసంలో ఐదు రోజులు దుస్తులు ధరించరు. బట్టలు ధరించకుండా ఉండే ఈ సంప్రదాయం ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించింది. ఈ సంప్రదాయం వెనుక ఒక చరిత్ర ఉంది. ఒకప్పుడు ఈ గ్రామంలో దెయ్యాలు విజృంభించాయి. దీంతో గ్రామస్తుల జీవనం హరాంగా మారింది. రాక్షసులు విధ్వంసం ప్రారంభించినప్పుడు. ఆ సమయంలో చివరకు 'లహుల ఘోండ్' అనే దేవత వచ్చి రాక్షసులను చంపి గ్రామస్తులను రక్షించాడు. ఈ దెయ్యాలు ఊరిలోకి వచ్చినప్పుడు ముందుగా సమ్మోహనంగా కూర్చున్న స్త్రీలను ఎత్తుకుపోయేవారు. ఈ కారణాల వల్ల నేటికీ ఈ గ్రామంలో మహిళలు దుస్తులు ధరించడం లేదు. పిని గ్రామంలో ఇప్పటికీ ఈ సంప్రదాయం కొనసాగుతోంది. అయితే ఈ సంప్రదాయాన్ని స్వచ్ఛందంగా పాటించే మహిళలు శ్రావణ మాసంలో ఐదు రోజులూ ఉన్నితో చేసిన గుడ్డను శరీరానికి చుట్టుకుంటారు. సంప్రదాయం ప్రకారం ఈ మహిళలు ఐదు రోజుల పాటు ఇంటి నుంచి బయటకు రారు. ముఖ్యంగా వివాహిత స్త్రీలు ఈ సంప్రదాయాన్ని ఆచరిస్తున్నారు.

పురుషులకు నియమాలు ఏమిటి?

ఈ ఊరిలో ఆడవాళ్ళకే కాదు మగవాళ్ళకి కూడా నియమాలు ఉంటాయి. ఈ కాలంలో పురుషులు మద్యం మరియు మాంసం తినడం నిషేధించబడింది. ఈ ఐదు రోజులూ ఈ వ్రతాన్ని తప్పక పాటించాలి. ఈ ఐదు రోజులు భార్యాభర్తలు ఒకరినొకరు చూసుకుని నవ్వుకోరు. మీరు టూరిజం చేయాలనుకుంటే, మీరు గ్రామానికి వెళ్ళవచ్చు. అయితే ఈ ఐదు రోజుల్లో ఈ గ్రామంలోకి ఎవరినీ అనుమతించరు. గ్రామస్తులు ఈ ఐదు రోజుల ఉపవాసాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు. మరియు ఈ రోజులు పండుగల వలె జరుపుకుంటారు. ఐదు రోజుల పాటు బయటి వ్యక్తులను ఈ గ్రామంలోకి రానివ్వరు.



## మూడు రోజులు వానలే వానలు.. సర్కారు హైఅలర్ట్



రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతా వరణ శాఖ హెచ్చరించింది. అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు. రాష్ట్రంలో గత వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం సమీక్షిస్తున్నారని, జిల్లాల్లో ఏవిధమైన ప్రాణ నష్టం తోపాటు ఆస్తి నష్టం కూడా కలుగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముందుగానే, పునరావాస కేంద్రాల ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలని, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, అగ్నిమాపక శాఖ, ఎన్డీఆరెఫ్, ఎస్డీఆరెఫ్ తదితర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్లకు సూచించారు. డీజీపీ జితేందర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియాలు కూడా ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు నిండాయని, అవి తెగ కుండా తగు ముందు జాగ్రత చర్యలు చేపట్టాలని అన్నారు. ఇప్పటికే, ముందస్తు జాగ్రత్తలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో ఎన్డీఆరెఫ్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఏదైనా అత్యవసర సహాయం కావాలన్నా తమను ఏ సమయంలో నైనా సంప్రదించాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ సూచించారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలు, చెరువు కట్టలు తది తర ప్రాంతాల వద్ద జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు సీఎస్. పారే వాగులను ఎవరూ దాటకుండా ఆయా ప్రాంతాలలో తగు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులంతా తమతమ ప్రాంతాల్లో అందుబాటులో ఉండి పరిస్థితికి అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని, వీలైనంత వేగంగా స్పందించాలని కోరారు.

## ఎడ్యుకేషన్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్: ఎడ్యుకేషన్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డే స్కూల్ కాకుండా సెమీ అండ్ రెసిడెన్షియల్ పాఠశాలలు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ప్రకటించారు. ఇప్పుడున్న ప్రభుత్వ విద్యకంటే నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వివరించారు. ఈరోజు (మంగళవారం) తెలంగాణ సచివాలయంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ... ఒక్కో పాఠశాల కోసం రూ.80 నుంచి రూ. 100 కోట్లు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. ఒక్రేజ్, బిర్లా ఓపెన్ స్కూల్స్ టైప్ ప్రభుత్వ పాఠశాలలు రాబోతున్నాయని చెప్పారు. ప్రతీ మండలానికి రెండు లేదా మూడు పాఠశాలలు తొలుత రాబోతున్నాయని అన్నారు. రుణమాఫీపై ప్రతిపక్షాలు హైదరాబాద్‌లో కూర్చొని మాట్లాడొద్దని హితవు పలికారు. రుణమాఫీపై ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. స్మితా సబర్వాల్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వానికి ఏం సంబంధం? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. బీఏసీలో బీఆర్ఎస్ నేతలు పేర్లు మార్చుకున్నారని.. అందుకే ఆ సమావేశం ఆలస్యమైందని చెప్పారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రతీ అంశంలో ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఏపీ హైకోర్టుకు వైఎస్ జగన్.. ప్రతిపక్ష నేత హెూదా కోసం పిటిషన్..!



వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ అసెంబ్లీ లో తనకు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. సభలో ప్రతిపక్షంలో ఎవరు ఎక్కువ సభ్యులు ఉంటే వారికి ప్రతిపక్ష హెూదా ఉంటుందని సూచిస్తూనే తనకు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వాలని కోరారు. ఏపీ శాసనసభలో పార్లమెంటరీ సాంప్రదాయాలను పాటించడం లేదని, తనకు ప్రతిపక్ష నేతగా హెూదా ఇవ్వాలని లేఖ రాసినా ఇవ్వలేదని ఆరోపించారు. రెండు నెలల క్రితం జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా ఓటమి పాలైంది. 151 స్థానాల నుంచి ఈ ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలుండగా మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేనకు కలిపి 164 స్థానాలు దక్కించుకున్నాయి. గతంలో వైసీపీకి 21 ఎంపీ స్థానాల్లో గెలుపొందగా ఈసారి 4 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. అయితే అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా పొందడానికి 18 సీట్లు గెలుపొంది ఉండాలని అధికార సభ్యులు పేర్కొన్నారు.

## 2026 ఎన్నికలే టార్గెట్ .. విజయ్ పాదయాత్ర



తమిళగ వెట్రికళగం అనే పార్టీ స్థాపించిన తమిళ హీరో తలపతి విజయ్ 2026 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారట. ఇందుకోసం ఒంటరిగా వెళ్లాలా..? ఎవరితోనైనా పొత్తు పెట్టుకోవాలా.. అనే అంశంపై పలువురితో చర్చిస్తున్నారని తెలుస్తోంది. తన పార్టీని జనంలోకి బలంగా తీసుకెళ్లేందుకు 30 విభాగాల ఏర్పాటు చేయడంతోపాటు రెండు లక్షల మందికి పార్టీ పదవులు ఇస్తారని తెలుస్తోంది. ఎన్నికల గుర్తుకోసం దరఖాస్తు చేసిన విజయ్.. తన సన్నిహితుల ద్వారా గుర్తు త్వరగా వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. గుర్తు కేటాయించగానే భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నరని సమాచారం. ఈ సభ నుంచే పార్టీ ఉద్దేశాలు, సిద్ధాంతలు చెప్తారని ఆయన సన్నిహితులు తెలిపారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్, జగన్, చంద్రబాబు, లోకేశ్ మాదిరిగానే తమిళనాట పాదయాత్ర చేయాలనుకుంటున్నారని సమాచారం. ఇంతవరకూ ఎంతో మంది నటీనటులు రాజకీయాల్లో కొనసాగినా.. ఎవరూ పాదయాత్ర చేయలేదు. విజయ్ పాదయాత్ర చేసిన తొలి నటుడిగా చరిత్రకెక్కుతారు.

## 2033 నాటికి రష్యాకు సొంత స్పేస్ స్టేషన్..!



మాస్కో: 2033 నాటికి సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లుగా రష్యా స్టేట్ స్పేస్ కార్పొరేషన్ రోస్కోస్మోస్ ప్రకటించింది. రష్యన్ ఆర్బిటల్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను రోస్కోస్మోస్ అధిపతి యూరీ బొరిసోవ్ మంగళవారం వెల్లడించారు. ఈ ఆర్బిటల్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టాలని 2021లో నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ప్రణాళిక ప్రకారం 2027లోగా స్పేస్ స్టేషన్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని, 2030 నాటికి యూనివర్సల్ నోడల్, కక్ష్య స్టేషన్‌లోని ప్రధాన భాగాన్ని పూర్తి చేస్తామన్నారు. 2031 నుంచి 2033 వరకు రెండు ప్రత్యేక ప్రయోజన మాడ్యూల్స్ ను స్టేషన్‌కు అనుసంధానం(డాక్) చేస్తామన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు 6.98 బిలియన్ల వ్యయం ఉంటుందని యూరీ బొరిసోవ్ పేర్కొన్నారు. 2022లో ఉక్రెయిన్‌పై దాడి చేసిన రష్యాను ఒంటరిని చేసేందుకు పాశ్చాత్య దేశాలు రష్యాపై పలు ఆంక్షలు విధించాయి. ఆ ఆంక్షలను వెనక్కి తీసుకోకపోతే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి బయటకు వచ్చేస్తామని అప్పట్లో రష్యా హెచ్చరించింది. అయినప్పటికీ అమెరికా స్పందించకపోవడంతో బయటకు వచ్చేందుకు సిద్ధమైంది.

# వికసిత్ భారత్ సాకారమే హద్దుగా..



సమాజంలోని అణగారిన వర్గాలను ఉద్ధరించడం, ఆర్థిక సమ్మేళనాన్ని నిర్ధారించడం, ప్రాంతీయ అసమానతలను తగ్గించడం, రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడం, నాణ్యమైన విద్యను అందించడం వంటి మరెన్నో ప్రభుత్వ సుదీర్ఘమైన పని జాబితాలో భాగం. అందువల్ల, ఆర్థిక స్థిరత్వం, వృద్ధిని సాధించడానికి ఏ ప్రభుత్వానికైనా ప్రణాళికాబద్ధమైన బడ్జెట్ చాలా ముఖ్యమైనది. మోడీ 2.0 ఆర్థిక మంత్రిగా పనిచేసిన నిర్మలా సీతారామన్ ఈ సారి అదే శాఖా మంత్రిగా కొనసాగుతూ ఈ ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఈమె వరుసగా ఆరుసార్లు బడ్జెట్‌లను సమర్పించిన మాజీ ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్‌ని అధిగమించనున్నారు. 2021-22 బడ్జెట్ నుంచి కాగిత రహిత బడ్జెట్ రూపొందించారు. డిజిటల్ టాబ్లెట్ ద్వారా 7వసారి ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. ఈమె సమర్పించనున్న రాబోయే 2024 కేంద్ర బడ్జెట్‌పై పరిశ్రమ ప్రముఖులు, ఆర్థికవేత్తలు ఉద్యోగులు వర్తక వాణిజ్య, స్థిరాస్తి, పర్యాటక, ఆతిధ్య రంగాల వారిలో సాధారణ ప్రజలలో గణనీయమైన అంచనాలు ఉన్నాయి. అయితే 2024-25 బడ్జెట్ మోడీ 3.0 ప్రభుత్వ ఆర్థిక ఎజెండా గురించి వివరిస్తుందని అంచనా. ఇందులో భారతదేశాన్ని సమీప భవిష్యత్తులో %వి%5-ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో సంస్కరణలను వేగవంతం చేయడానికి, కీలక సమస్యలను పరిష్కరించడానికి, రాబోయే సంవత్సరానికి సమగ్ర ఆర్థిక ప్రణాళికను అందించడానికి ప్రణాళికలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

### పన్నుల సంస్కరణలు

సరళీకృత పన్నుల నిర్మాణానికి అనుకూలంగా ప్రభుత్వం పాత పన్ను విధానాన్ని నిలిపివేయవచ్చనే ఊహాగానాలు ఉన్నాయి. అయితే కొత్త ప్రభుత్వ మొదటి బడ్జెట్‌లో ఇటువంటి తీవ్రమైన మార్పు వెంటనే అమలు చేస్తారో లేదో చూడాలి. వ్యక్తులు, వ్యాపారాల కోసం పన్ను విధానాన్ని సులభతరం చేయడం, పన్నుల ద్వారా రాబడీని విస్తృతం చేయడం ఆదాయ సేకరణను మెరుగుపరచడం లక్ష్యంగా ఉంటుంది. పన్ను స్లాబ్‌లకు సర్దుబాట్లు, పొదుపులు, పెట్టుబడులకు ప్రోత్సాహకాలు, పన్ను ఎగవేతను తగ్గించే చర్యలు ఉంటాయి.

### మౌలిక సదుపాయాల అభివృద్ధి

2024 బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి గణనీయమైన దృష్టిని పొందుతుందని అంచనా వేయబడింది. జాతీయ రహదారుల నిర్మాణం అభివృద్ధిలు, రైల్వేలు, పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ కోసం ప్రభుత్వం గణనీయమైన నిధులను కేటాయించాలని భావిస్తున్నారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులలో పెట్టుబడులు, గ్రామీణ బ్రాడ్‌బ్యాండ్ అనుసంధాన కార్యక్రమం (కనెక్టివిటీ )వంటి డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పురోగతికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమాలు ఆర్థిక వృద్ధికి అలాగే దేశవ్యాప్తంగా కనెక్టివిటీ సేవలకు ప్రాప్యతను మెరుగుపరచడానికి అవసరం.

### సామాజిక సంక్షేమం

బడ్జెట్ సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, విద్యకు ప్రాధాన్యతనిచ్చే అవకాశం ఉంది. ప్రజారోగ్య మౌలిక సదుపాయాల కోసం మెరుగైన నిధులు, అవసరమైన ఔషధాల లభ్యత మరియు వైద్య పరిశోధనలో పెట్టుబడి కీలక భాగాలుగా భావిస్తున్నారు. డిజిటల్ లెర్నింగ్ టూల్స్ వొకేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ల ఏకీకరణతో సహా విద్యా సంస్కరణలు సంబంధిత నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంటాయి. సమాజంలోని దుర్బల వర్గాలను లక్ష్యంగా చేసుకుని సామాజిక భద్రతా పథకాలకు కేటాయింపులు పెరగడంలో సహాయపడుతుంది.

### గ్రామీణాభివృద్ధి

బలహీనవర్గాలకు పరిమిత ఆర్థిక సహాయం, గ్రామీణ ఆదాయాలపై ప్రభావం చూపే వాతావరణ పరిస్థితులు ఈ అంతరాన్ని పెంచాయి. ఈ అసమానతను పరిష్కరించడానికి, ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చును పెంచే అవకాశం ఉంది. గ్రామీణ మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో పెట్టుబడులను పెంచడం గ్రామాలను పునరుద్ధరించడానికి, సమతుల్య ఆర్థిక వృద్ధిని నిర్ధారించడానికి కీలకం.

### పర్యావరణ సమతుల్యత

పర్యావరణ సుస్థిరత 2024 బడ్జెట్‌లో ముఖ్యమైన దృష్టి అవుతుంది. వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రభుత్వం విధానాలను ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు. సౌర పవన శక్తిలో పెట్టుబడులు, ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమాలు పర్యావరణ అనుకూల పద్ధతులకు రాయితీలు ఈ ప్రయత్నాలలో ప్రధానమైనవి. గ్రీన్ టెక్నాలజీలను అవలంబించడానికి వ్యాపారాలు, వ్యక్తులకు ప్రోత్సాహకాలు కూడా ఊహిస్తున్నారు.

### అందరి విశ్వాసాన్ని చూరగొంటూ..

కొత్త సంకీర్ణ ప్రభుత్వం ఇచ్చిన సామాజిక సంక్షేమ పథకాలకు పాక్షికంగా కేటాయించాలా లేదా పూర్తిగా ప్రభుత్వ మౌలిక సదుపాయాలను పెంచడంలో పెట్టుబడి పెట్టాలా అనేది కీలకమైన ప్రశ్న. రాబోయే సంవత్సరాల్లో భారతదేశ ఆర్థిక పథాన్ని రూపొందించడంలో ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టమవుతుంది. రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్ష ప్రయోగాలూకు, దేశీయ విమానయాన, మెడికల్ టూరిజం ఎలక్ట్రానిక్ వాహనాలు, తోలు పరిశ్రమ, సిలికాన్ చిప్స్, నూనెగింజల ఉత్పత్తి, పామోలీవ్ ఆయిల్, సిరిధాన్యాల అభివృద్ధి సాంప్రదాయేతర ఇంధనవనరుల ఉత్పత్తి, మొబైల్, గృహనిర్మాణ రంగానికి బ్యాంకింగ్, ఫార్మా, బయోమెడికల్, చేనేత పరిశ్రమకు, హస్తకళల అభివృద్ధికి, పర్యాటక రంగానికి వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధి, జాతీయ ప్రాజెక్టులకు రైల్వేల అభివృద్ధికి బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు, కేటాయింపు జరిపే దిశగా మరిన్ని చర్యలు, విధానాలు, ప్రకటనలను 2024-25 బడ్జెట్‌లో ఆశించవచ్చు. రాబోయే కేంద్ర బడ్జెట్ సంకీర్ణ ప్రభుత్వానికి విధాన ప్రాధాన్యతలను నిర్దేశిస్తుందని, రాబోయే కాలంలో అందరికోసం పనిచేస్తూ అందరి విశ్వాసాన్ని చురగొంటూ అందరి వికాసానికి తోడ్పాటు అందిస్తూ 2047 నాటికి 'విక్షిత్ భారత్' సాకారమే హద్దుగా రూపొందిస్తుందని ఆశిద్దాం.

# దేశ భవిష్యత్ తరగతి గదిలోనే...!




దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది' అన్నారు. విద్యావేత్త కొఠారి, మరి దేశ భవిష్యత్తును నిర్ణయించే తరగతి గదులు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నాయి విద్యను ప్రాథమిక హక్కుగా రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రభుత్వాలు దానిని నిర్వీర్యం చేస్తూ విద్యకు కనీసం ప్రాధాన్యత ఎందుకు ఇవ్వడం లేదు. విద్య ఉచితంగా అందరికీ అందుబాటులో ఉంటేనే సమాజం అభివృద్ధి చెంది అక్షరాస్యత శాతం పెరుగుతుంది. 'తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యావ్యవస్థ రూపురేఖలే మార్చేస్తాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒక నూతన విధానాన్ని ఆవిష్కరిస్తాం' అని తెలంగాణ ఉద్యమ సమయంలో గొప్పగా ప్రకటించారు కేసీఆర్. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు విద్యను పట్టించుకోవడం లేదని, తెలంగాణ వస్తే విద్య అందరికీ అందుబాటులో ఉంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పదేళ్ల సీఎంగా పరిపాలించిన కేసీఆర్ ఏ ఒక్క బడ్జెట్‌లోనూ విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన దాఖలాలు లేవు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 25వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్‌లో అయినా విద్యకు నిధుల కేటాయింపు ఏ విధంగా చేస్తుందోనని విద్యార్థి లోకం ఎదురు చూస్తోంది.

### రాష్ట్రం ఏర్పడిన తర్వాత

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014-15లో 10.89% నిధులు విద్యకు కేటాయించారు. ఆ తరువాత ప్రతి సంవత్సరం దానిని తగ్గించుకుంటూ గత బడ్జెట్ నాటికి విద్యకు 6.5%కు కుదించారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా బడ్జెట్‌లో విద్యకు 30% నిధులు కాకున్నా కనీసం 15% నుంచి 20% వరకు కేటాయిస్తే ప్రభుత్వ విద్య బలపడుతుంది. నిధుల కొరతతో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లు లేక, స్కావెంజర్లు లేక, పారిశుద్ధ్యం లోపించి, విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. తాగునీటి సౌకర్యం అభివృద్ధి చేయాలి. డిజిటల్ విద్యను ప్రోత్సహించడానికి నిధులు కావాలి. 'నైట్ వాచ్ మెన్'ల అవసరం ఉంది. మధ్యాహ్న భోజనం నాణ్యతను ఇంకా పెంచాలి. ఉదయం పాఠశాలల్లో అల్పాహారం పథకాన్ని గత ఎన్నికల ముందు కొన్ని ప్రాంతాల్లో మొదలు పెట్టారు. నేడు మళ్లీ ఆ పథకం అమలు జరగాలి. అల్పాహార పథకం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అమలు చేసి తగిన నిధులు మంజూరు చేయాలి.

### విద్యాసంస్థల్లో నాసిరకం వసతులు

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో, సంక్షేమ, గురుకులాలు, యూనివర్సిటీలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు పడుతున్న బాధలు అంతా ఇంతా కాదు. తెలంగాణ రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో బాత్రూంలు కూడా లేవు. మధ్యాహ్న భోజనం వండడానికి గదులు లేక చెట్ల కింద వంట చేసే పాఠశాలలు అనేకం ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో అటెండర్ల్ కూడా లేని పరిస్థితి ఉంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశపెడతామని 2018 ఎన్నికల్లో కేసీఆర్ చెప్పారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక కూడా దాని ఊసే ఎత్తలేదు. పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులకి బాసటగా ఉన్న సంక్షేమ హాస్టల్స్‌నీ పట్టించుకోవడం లేదు. పక్కా భవనాలు లేని హాస్టల్స్ రాష్ట్రంలో సగం ఉన్నాయి. చాలా చోట్ల ఒకే భవనంలో రెండు, మూడు హాస్టల్స్ ఉన్న పరిస్థితి హాస్టల్స్‌లో నిత్యం ఫుడ్ పాయిజన్ అవుతున్నాయి. ఇంట్లో ఎలాంటి నాణ్యమైన ఆహారం అందుతుందో అలానే సంక్షేమ, గురుకుల హాస్టల్స్‌లో కూడా విద్యార్థులకు అలాంటి ఆహారాన్ని అందించాలి. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా దానికి అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు పెంచడం లేదు. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### వేలకోట్లలో రీయింబర్స్‌మెంట్ బకాయిలు

ప్రభుత్వం యూనివర్సిటీలను అభివృద్ధి చేయడంలో వాటికి నిధులు కేటాయింపులు చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ప్రతి యూనివర్సిటీ అభివృద్ధికి తగిన స్థాయిలో నిధులు కేటాయించాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో వేల కోట్లలో పేరుకుపోయాయి. ప్రస్తుతం విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులపై చదువులకు వెళ్లడానికి సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు వెళ్తే ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామనడం, దీంతో విద్యార్థులు పైసలు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్‌కి సంబంధించి పాతవి, కొత్తవి అనకుండా ఒకే సారి విడుదలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. యావత్ విద్యార్థులు, బడ్జెట్ కళాశాలల వారు ఈ బడ్జెట్‌లో పెండింగ్‌లోని ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల అవుతాయని ఎదురు చూస్తున్నారు. విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించాలి. లేదా వారికి రవాణా పారితోషికం వాంటివి అందిస్తే బాగుంటుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి బడ్జెట్ కేటాయింపుల్లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వలేదు. వారు విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులు ఇవ్వడంలో చేసిన నిర్లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం చేయద్దు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో విద్యాశాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉంది కాబట్టి వారు విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి.

# ఇరకాటంలో మోడీ!



"కాలం కలసిరాకపోతే తాడే పామై కరుస్తుంది" అన్నది లోకోక్తి. 2014లోనూ, 2019లోనూ బీజేపీని విజయ శిఖరాలకు చేర్చిన మోడీ రెండుసార్లు తిరుగులేని మెజారిటీతో పార్టీనీ, ప్రభుత్వాన్ని శాసించి ప్రధాని హెూదాలో ఏకఛత్రాధిపత్యం అనుభవించాడు." తాను ఆడింది ఆట పాడింది పాటగా" ఆయన పరిపాలన కొనసాగింది. 2024లో మూడోసారి బీజేపీకి సార్వత్రిక ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీ రాకపోవడంతో ఇండియా కూటమితో పాటు బీజేపీ మూలం అయిన ఆరెస్సెస్ నుంచి గత కొంతకాలంగా మోడీపై పరోక్షంగా విమర్శల జడివాన కురుస్తోంది. ముఖ్యంగా "ఆశకు అంతులేదు. మనిషి ఇంకా ఇంకా కోరుకుంటాడు. కొందరు సూపర్ మ్యాన్ అవ్వాలనుకుంటారు. అక్కడితో ఆగిపోరు. భగవంతుడిగా మారాలని కోరుకుంటారు" భగవత్ చేసిన తాజా వ్యాఖ్య మోడీకి చెంపపెట్టులా అయిందని జనాంతికం. ఆరంభంలో ఆరెస్సెస్ మూలాలనుండి మోడీ ఎదిగి వచ్చినా అధికారంలో ఏకపక్షంగా స్థిరపడినప్పుడు, బీజేపీని ఆరెస్సెస్ ఛాయ పడకుండా బలమైన స్వేచ్ఛాయుత పాలన కొనసాగించారు. గతంలో వాజపేయి,ఎల్.కే. అద్వానీ ,మురళీ మనోహర్ జోషి మొదలైన అగ్రశ్రేణి నాయకులు రాజకీయంగా ఎన్నో ఉన్నత పదవులు అనుభవించినా ఆరెస్సెస్ సిద్ధాంతాలకు, ఆరెస్సెస్ నాయకత్వానికి వీరవిధేయత ప్రకటించారు. పార్టీ కార్యకలాపాలలోనూ, ప్రభుత్వ నిర్వహణలోనూ సంఘపరివార్ సూచనలు, సలహాలు స్వీకరిస్తూ పాలన సాగించారు. అయితే మోడీ వీరికి భిన్నంగా తనదైన ముద్రతో పాలన సాగించారు. ఒకవైపు అనాదిగా ఆరెస్సెస్ ఏ లక్ష్యాలను, ఆశయాలను కలిగి ఉందో వాటిని క్రమంగా ఒకటి తర్వాత ఒకటిగా ఆచరణ సాధ్యం చేస్తూ మోడీ తనదైన స్వీయ శైలితో ముందుకు సాగారు. ఆ సమయంలో ఆరెస్సెస్ కూడా మోడీ శైలిని బాహాటంగా విమర్శించలేదు. పైగా హర్షించింది.

### ఆరెస్సెస్ అవసరం లేదా!

కానీ మూడోసారి తిరిగి బీజేపీని అధికారంలోకి తీసుకురాగలననే అతి ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించి మోడీ ఏకపక్ష నిర్ణయాలతో ముందుకు సాగటాన్ని ఆరెస్సెస్ జీర్ణించుకోలేకపోయింది. పైగా మోడీ కేబినెట్ మినిస్టర్లు కొందరు ఆరెస్సెస్‌తో బీజేపీకి సంబంధం లేదని, ఈ రెండూ ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా స్వతంత్రంగా వాటి, వాటి పరిధుల్లో పనిచేస్తాయని వ్యాఖ్యానించారు. అంటే బీజేపీ ఆరెస్సెస్‌పై ఆధారపడి, సంప్రదింపులు జరుపుతూ నిర్ణయాలను తీసుకోదని, స్వతంత్రంగా నిర్ణయాలను తీసుకుంటూ పాలన చేస్తుంది అనే అర్థంలో వారు మాట్లాడారు. మంత్రుల మాటలు, బీజేపీ జాతీయ నాయకుడు నడ్డా మాటలు ఆరెస్సెస్‌ను తీవ్రంగా నొప్పించాయి. మోడీ ఏకపక్ష నిర్ణయాలు, బహిరంగంగా ఎన్నికల సభలలో చేసిన ఉపన్యాసాలు భగవత్‌ను బాధించాయి. మూడో సారి ఎన్నికల్లో ఆరెస్సెస్ కార్యకర్తల ప్రమేయం లేకుండా బీజేపీ ఒంటరిగా స్వశక్తి పై ఆధారపడి నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగింది.

### భగవంతుని ప్రతినిధివా

కానీ ఎన్నికల ఫలితాలు ఆశించినట్లు రాకపోవడంతో మోడీ ప్రభుత్వం నితీష్ కుమార్, చంద్రబాబు మద్దతుతో ప్రభుత్వాన్ని నడపవలసి రావడంతో ఆరెస్సెస్ నాయకులకు మోడీపై, బీజేపీపై పరోక్షంగా, వ్యంగ్యంగా వ్యాఖ్యానించడానికి అవకాశం లభించింది. ఆరెస్సెస్ అధికార పత్రిక పాంచజన్యలోనూ మోడీ ఒంటెద్దు పోకడలపై సూటి పోటీ మాటలు రువ్వుతూ వ్యాసాలు వెలువడ్డాయి. గతంలో పుణేలో ఆరెస్సెస్ నూతన కార్యకర్తల శిక్షణా శిబిరంలో మాట్లాడుతూ...భగవత్ ములుకుల్లాంటి పలుకులతో బీజేపీ అగ్రనాయకుల వ్యవహార శైలిపై సునిశిత విమర్శలు చేశారు. ఇప్పుడు రెండోసారి మోడీ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలలో తన గురించి తాను 'బయోలాజికల్‌గా తన తల్లికి జన్మించినా... స్వయంగా భగవంతుని ప్రతినిధిగా మహత్కార్యాలు చేయడానికి ఈ భూమిపై అవతరించినట్లు' చెప్పుకున్న మాటలను వ్యంగంగా అపహాస్యం చేస్తూ భగవత్ పరోక్షంగా మోడీపై వ్యాఖ్యనాలు గుప్పించారని కాంగ్రెస్ నాయకులు, దేశ ప్రజలు భావిస్తున్నారు.

### మానవాతీత ప్రధాని

ఈ సందర్భంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశాలుగా మారాయి. జార?ండ్‌లోని బిష్ణుపూర్‌లో ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ఆశకు అంతులేదు. మనిషి ఇంకా ఇంకా కోరుకుంటాడు. కొందరు సూపర్ మ్యాన్ అవ్వాలనుకుంటారు. అక్కడితో ఆగిపోరు. భగవంతుడిగా మారాలని కోరుకుంటారు. కానీ భగవంతుడు తనను తాను సర్వాంతర్యామిగా చెప్తారు. ఆ విశ్వరూపుడిని మించింది ఇంకా ఏదైనా ఉందా అనేది ఎవరికీ తెలీదు. కార్యకర్తలు దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు. అయితే, భగవత్ చేసిన వ్యాఖ్యలు ప్రధాని మోడీని ఉద్దేశించినవేనని కాంగ్రెస్ అంటున్నది. ఇటీవల లోక్‌సభ ఎన్నికల ర్యాలీలో మోడీ మాట్లాడుతూ... 'మా అమ్మ చనిపోయిన తర్వాత నేను దైవాంశ సంభూతుడిని అని నాకు అనిపించింది. నాకు ఈ శక్తులను భగవంతుడే అందించాడు. నేను ఆ దేవుని దూతనే తప్ప మరొకటి కాదు' అని అన్నారు. దీన్ని ఉద్దేశించే భగవత్ వ్యాఖ్యానించినట్లు, లోక్ కల్యాణ్ మార్గ్ లక్ష్యంగా జార?ండ్ నుంచి నాగపూర్ పేల్చిన తాజా అగ్ని క్షిపణి గురించిన వార్త... స్వయం ప్రకటిత మానవాతీత ప్రధానమంత్రికి తెలిసే ఉంటుంది' అని జైరాం రమేష్ ట్వీట్ చేశారు.